జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 128 | హైదరాబాద్, జులై 22 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## వీడని వాన, హోరెత్తిన వాగులు..
# జనజీవనం అస్తవ్యస్తం



హైదరాబాద్, : రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పల్లెలు, పట్టణాలు తడిసి ముద్దవుతున్నాయి. చెరువులు, వాగుల్లోకి నీరు చేరి అలుగు పారుతున్నాయి. వరద ఉద్ధృతికి కొన్ని గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరుసగా నాలుగు రోజుల నుంచి ముసురు పడుతుండటంతో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. హుస్సేన్‌సాగర్ నీటిమట్టం గరిష్ఠస్థాయికి చేరడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని బహదూర్ పల్లిలో ప్రధాన రహదారులు, కాలనీ రోడ్లు నదులుగా మారాయి. రామంతాపూర్, ఉప్పల్, చిలుకానగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, పోచారం, ఘట్ కేసర్, మేడిపల్లి, తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వరంగల్– హైదరాబాద్ జాతీయ రహదారి ఉప్పల్ కూడలి వద్ద భారీగా వర్షం నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుంది. భారీ వర్షాల నేపథ్యంలో మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని,

(మిగతా 2లో..)

## లోక్ సభను కుదిపేసిన మణిపూర్ అంశం
### సోమవారానికి సభ వాయిదా



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. రెండో రోజు కూడా మణిపూర్ అంశం పై ప్రతిపక్షాల నినాదాలతో ఉభయ సభలు దద్దరిల్లాయి. మణిపూర్ లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన ఘటనతోపాటు.. ఆ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబడటంతో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలు లోక్ సభ ప్రారంభం కాగానే.. మణిపూర్ అంశంపై చర్చించాలంటూ విపక్షాలు డిమాండ్ చేశాయి. వెల్ లోకి దూసుకెళ్లి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా ఎంత చెప్పినా విపక్షాలు వినిపించుకోలేదు. ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ ను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు. తిరిగి లోక్ సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్ష సభ్యులు శాంతించకపోవడంతో సభను సోమవారానికి వాయిదా వేస్తూ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.



### రాష్ట్రంలో భారీ వర్షాలపై కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్ : గత రెండు, మూడు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భారీ వర్షాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అంశంతో పాటు పలు అంశాలపై సీఎం కేసీఆర్ చర్చిస్తున్నారు. ధాన్యం ఉత్పత్తి మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై చర్చిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీ దామోదర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

## బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన కిషన్ రెడ్డి..
### ఇన్ డైరెక్ట్ పంచ్‌లు..
### కాంట్రావర్సీ స్టేట్ మెంట్లు.. ఆపై అసంతృప్తి ట్వీట్లు..



హైదరాబాద్, జూలై 21: నలుగోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. అంతకుముందు భాగ్యలక్ష్మీ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అంబర్ పేట లో జ్యోతిరావు పూలే విగ్రహానికి, లిబర్టీ అంబేద్కర్ విగ్రహానికి, గన్ పార్క్ వద్ద అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. బషీర్ బాగ్ లోని కనకదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత గన్ పార్క్ నుంచి బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా హోమం చేశారు. (మిగతా 2లో..)

### కరువు తీరింది..! భారీ వర్షాలకు
## ప్రగతి భవన్‌లో విరిసిన గులాబి నవ్వులు



హైదరాబాద్, జూలై 21 :అసలు వర్షాలు పడతాయె లేదో అనే ఆందోళనలో ఉన్న రైతాంగానికి కొంత ఊరట లభించింది. హైదరాబాద్ జనాలకు మాత్రం చిరాకు మొదలైంది. గత ఎడాది వరదలు తలచుకుని ఆందోళన చెందుతున్నారు. కానీ, బయట భారీ వర్షాలు పడుతుంటే ప్రగతిభవన్‌లో మాత్రం చిరునవ్వులు కనిపిస్తున్నాయట హమ్మయ్య వానలు పడుతున్నాయి.. అంటు టెన్షన్ ఫ్రీ అయ్యారట పెద్దసార్ గత నాలుగెళ్లుగా తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గతంలో ఎడారిలా ఉండే రాష్ట్రం ఇప్పుడు పచ్చని గోదారిలా మారింది. కేసిఆర్ వ్యూహాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా కొంత తోడవడంతో వరి ధాన్యరాసులు కనిపిస్తున్నాయి. ఎకంగా దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ చేరుకుంది. మరోవైపు గులాబి పార్టి పేరు మార్చుకుని కిసాన్ సర్కార్ తీసుకొస్తామంటు దేశవ్యాప్తంగా పార్టిని విస్తరిస్తుంది బీఆర్ఎస్.మరో ఆరు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. ఈ సమయంలో వానలు పడకపోతే ఎలా అని టెన్షన్ పడింది బీఆర్ఎస్ పార్టి. ఈ సారి కరువు తప్పదు అని అనేక జాతీయ సంస్థలు హెచ్చరించడంతో ఎన్నికలను ఎదుర్కోవడం ఎలా అనే ఆందోళన పార్టిలో మొదలైంది. వర్షాలు లేకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారు. అది ప్రకృతి వైపరిత్యమైనా ప్రభుత్వంపై అసంతృప్తితో ఉంటారు రైతులు. కాళేశ్వరం కట్టినా కష్టాలు తీరడంలేదనే టాక్ మొదలవుతుంది. అంతే కాదు ఇదే అంశాన్ని ఎత్తుకుని ప్రజల్లోకి వెళతాయి ప్రతిపక్షాలు.

## వరద నీరు వస్తుంది..
# వెళ్ళిపోండి..





- మాత శిశు ఆసుపత్రి నుంచి బలవంతంగా బాలింతల గెంటివేత
- వారికి వాహనాలు సమకూర్చడంలో అధికారుల విఫలం
- అవస్థలు పడుతూ ఖాళీ చేసినా రోగులు, బాలింతలు
- స్థానిక ఎమ్మెల్యే నిర్వాకం వల్లనే అవస్థలు అంటూ మండిపడుతున్న ప్రతిపక్ష నాయకులు

**( ఆరోగ్య తెలంగాణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 కోట్లతో జిల్లాకు మాతా శిశు ఆసుపత్రిని మంజూరు చేసింది. ఏ ప్రయోజనాన్ని ఆశించారో కానీ, ప్రతిపక్షాలు ,స్థానిక ప్రజలు వద్దని గగోలుపెట్టినా స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మరీ పట్టుబట్టి వరద ముంపు పొంచి ఉన్న గోదావరి ఒడ్డున ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టి పంతం నెగ్గించుకున్నారు. వాస్తవ పరిస్థితిని వివరించాల్సిన అధికారులు, ముందుచూపు లేకుండా డూ..డూ.. భసవన్నలా తలాడించి ఆసుపత్రిని నిర్మించారు. గత సంవత్సరం వరదలలో ఆసుపత్రి మునిగిపోగా కోట్ల విలువైన యంత్ర పరికరాలు, మందులు, తదితర సామాన్లు పనికిరాకుండా పోయాయి. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మళ్ళీ వరద ముంపు పోంచి ఉన్న నేపథ్యంలో రోగులను ముందస్తుగా జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్నారు. )**

కామెర వెంకటస్వామి
మంచిర్యాల బ్యూరో

గోదావరి నది వరదనీరు మాతాశిశు ఆసుపత్రి రోగులకు కష్టాలను తెచ్చింది. శుక్రవారం హుటాహుటిన వారు ఆసుపత్రిని ఖాళీ చేయాల్సి రావడంతో బాలింతలు , డెలివరీ కి ఆసుపత్రి కి వచ్చిన గర్భిణీలు చాలా ఇబ్బంది పడ్డారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎల్లంపల్లి ప్రాజెక్టు భారీగా వరదనీరు చేరింది. దీంతో గేట్లు ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో వరద ముంపును ముందస్తుగా అంచనా వేసిన అధికారులు మాతా శిశు ఆసుపత్రి నుంచి బాలితులను, రోగులను జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రికి వెల్లి వలసిందిగా కోరారు. (మిగతా 2లో..)



## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై శివ నాగబాబు

గోకవరం జులై 21 ప్రజాపాలన: గోకవరం గ్రామ శివాలయం వీధికి చెందినకొవ్వూరి హేమంత రామారెడ్డి (25) బిఎస్సి ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ చదువుకున్నారు ఉద్యోగ అవకాశం కోసం ఎదురు చూస్తూ ఇంటి వద్ద ఉంటున్నారు. అతని వాట్సాప్ నెంబర్ కు ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ లింకు రావడంతో లింక్ ని క్లిక్ చేయడంతో అతడి పూర్తి వివరాలు అడగగా అందులో ఇచ్చిన టాస్క్ పూర్తి చేస్తే దానికి సరిపడా నగదు వస్తుందని బదులు సమాధానం రావడం ముందుగా మీరు నగదు చెల్లించవలసి వస్తుందని సందేశం రావడంతో బదులుగా లింకును అనుసరించి తన బ్యాంక్ ఖాతా నుండి దఫాలు దఫాలుగా సుమారు 6 లక్షల 18 వేల రూపాయలను అతనికి వచ్చిన ఆ లింకుకు పంపించడంతో అతనికి తిరిగి నగదు రావడం గానీ బదులుగాఎటువంటి సమాధానం రాకపోవడంతో అతను మోసపోయానని గ్రహించి తదుపరి అతడు గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఎస్ ఐ .ఎంవీఆర్ రెడ్డి బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి గోకవరం ఎస్సై.యు వి శివ నాగబాబు యువకులకు సూచనసైబర్ నేరాలపై గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలందరికీ పోలీసులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ దానిని ఎవరూ గమనించక ముఖ్యంగా యువతఈ సైబర్ నేరస్తుల వలయంలో చిక్కి మోసపోతున్నారని ప్రతి ఒక్కరు ఇటువంటి విషయాల్లో అప్రమత్తంగాఉండి పోలీసుల సూచనలు పాటించి సైబర్ నేరస్తుల ఆగడాలను అరికట్టి దిశగా ప్రతి ఒకరు కృషి చేయాలని మీకు ఎటువంటి సందేహపురక సమాచారం అందిన పోలీసులకుసమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.....

## 23 వ తేదీన జరిగే ఛలో విజయవాడ ప్రోగ్రామ్ ను జయప్రదం చేయండి



తిరుపతి: శుక్రవారం తిరుపతి లో శ్రీ వేంకటేశ్వరవిశ్వవిద్యాలయం, సిమ్స్, మున్సిపల్ ఆఫీస్, టీటీడీ ప్రతి ఒక్క ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్, టీచర్స్ మరియు ఆఫీసర్స్ జేఏసీ పిలుపుమేరకు, పర్యవసానంగా సీనియారిటీని కొనసాగిస్తూ, యం.యల్.ఓ ల కమిటీ వారి రిపోర్టులను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ 23-07-2023 వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికను తిరుపతి జిల్లా మొత్తం ఉన్న ఉద్యోగ, ఉద్యోగినిలు మరియు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం నాయకులు వివిధ సంఘ సభ్యులు ఆవిష్కరించడం జరిగినది.

## గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ పాఠశాలలను సందర్శించిన గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట. జూలై 21.(ప్రజా పాలన ప్రతినిధి ):నరసరావుపేట మండలం పెద్ద తురకపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ పాఠశాలలను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు గిరిజన సంక్షేమ అధికారులు, మైనార్టీ అధికారులు విద్యాశాఖ అధికారులు మరియు తహసీల్దార్ కలిసి సందర్శించారు అనంతరం ఎల్ కే జి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినీ విద్యార్థులు కొరకు నిర్మాణంలో ఉన్న తరగతి గదులను బాలురు మరియు బాలికల వసతి గృహములను పరిశీలించారు అనంతరం సంబంధించిన అధికారులను నిర్మాణంలో ఉన్న భవన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాలనీలో నిర్మాణంలో ఉన్న నూతన చర్చిని స్వయంగా వెళ్లి సందర్శించి నూతన నిర్మాణంలో ఉన్న భవనం వివరాలను గ్రామ ప్రజలు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ అధికారులు, తహసిల్దార్ గారు, విద్యుత్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్ లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : నేడు మన రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రజలకు అండగా టిడిపి ఉందని ప్రతి కార్యకర్త ప్రజలకు తెలపాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం గుడివాడ నియోజవర్గంలోని గుడ్లవల్లేలోని మండల అధ్యక్షుడు కోసరాజు బాపయ్యచౌదరి, ఐటీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు ఉప్పలపాటి ప్రవీణ్‌లతో కలసి ఆర్‌టిఎస్ ట్రైనింగ్ కార్యాక్రమాని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ అభిమానులు టిడిపి బలో పేతానికి కృషి చేయాలన్నారు.

# బాలికల వసతి గృహంలో షార్ట్ సర్క్యూట్

### భయాందోళనతో పోలీస్ స్టేషన్ కు పరుగులు తీసిన విద్యార్థులు..
### అర్ధరాత్రి మల్లన్న స్వామి ఆలయంలో తరలించిన పోలీసులు.
### మొయినాబాద్ మండల కేంద్రంలో జరిగినసంఘటన.
### గురుకుల పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి..
### -ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బేగరి అరుణ్ కుమార్.




చేవెళ్ల జూలై 21, (ప్రజా పాలన):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లో మొయినాబాద్ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక పాఠశాలలో గురువారం రాత్రి 11:55 నిమిషాల సమయం లో షార్ట్ సర్క్యూట్ సంఘటన చోటు చేసుకుంది.. భయాందోళనతో 500 మంది విద్యార్థులు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్ కు పరుగులు తీశారు, అర్ధరాత్రి 12గంటల సమయంలో పక్కనే ఉన్నటువంటి మల్లన్న స్వామి ఆలయంలోకి విద్యార్థులను పోలీసులు సురక్షంగా తరలించారు. నిన్న గురువారం రాత్రి 11:55 నిమిషాలకు జరిగిన షార్ట్ సర్క్యూట్ గురుకుల పాఠశాలను ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్ కుమార్ పరిశీలించారు..నిన్న అర్ధరాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ సంఘటన చాలా బాధాకరమని, ఇంత జరుగుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఇలాంటి సమయంలో ఎవరికైనా ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులని, హాస్టల్ వార్డెన్ ఇతర సిబ్బందిని ప్రశ్నించారు.విద్యార్థులు ఇలాంటి సమయంలో సమయస్ఫూర్తితో ధైర్యంగా వ్యవహరించాలని అన్నారు. విద్యార్థులు హాస్టల్లో కనీస వస్తువులేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , హాస్టల్ భవనం సరిపోక చాలీచాలని గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ భవనంకు సరేనా కిటికీలు డోర్లు లేక వర్షపు నీరు గదిలోకి వచ్చి చేరుతుందని, సాంఘిక సంక్షేమ గురుకులాల హాస్టల్ ల పరిస్థితి చాలా అధ్వానంగా తయారయిందని, అన్నారు. ప్రభుత్వం వేంటనే స్పందించి నూతన భవనం నిర్మించాలని, వారికి కావాల్సిన కనీస వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని, హాస్టల్ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సాయి గణేష్, విగ్నేష్ విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జనజీవనం అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు ఎదురైతే 94924 09781 నెంబర్‌కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఐడీఎల్ చెరువుకు వరద నీరు చేరడంతో పుంతలు తొక్కుతుంది. రసాయనాలు కలుషితాల వల్ల నీటిపై నురగ చేరి తెల్లని పాలపుంతను తలపిస్తోంది. భారీగా గాలి వీస్తుండడంతో జాతీయ రహదారిపైకి నురగ విస్తరిస్తుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరంగల్ నగరం తడిసి ముద్దంది. హనుమకొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద భారీ వృక్షం నేలకూలడంతో వరంగల్ మహానగర పాలక సంస్థ డిజాస్టర్ టీమ్ రంగంలోకి దిగి రాకపోకలను పునరుద్ధరించారు. హనుమకొండ జిల్లా పరకాలలో చెరువులు, కుంటలు, వాగుల్లోకి ఉద్ధృతంగా వరద నీరు చేరుతుంది. పరకాల చలివాగు అలుగు పోస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహాదేవపూర్, పలిమెల, మహా ముత్తారం, కాటరం, మలహర్ మండలాల్లో భారీ వర్షం పడుతుంది. వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాబాద్ బేగంపేట్ ప్యాట్నీ ప్యారడైజ్, మారేడ్‌పల్లి, అల్వాల్, తిరుమలగిరి , చిలకలగూడ ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి కురుస్తున్న వర్షం కారణంగా రహదారులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు, నాలాలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల రహదారులు కూడా దెబ్బతిన్నాయి. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం ఐనెల్లి వాగు పొంగుతుండడంతో కర్ణాటక రాష్ట్రం చించోల- తాండూర్‌ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కడెం ప్రాజెక్టు వద్ద అంతకంతకూ వరద ఉదృతి పెరుగుతుండడంతో 12 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేశారు. అలాగే స్వర్ణ ప్రాజెక్ట్ ఒక్క గేటు ఎత్తి నీటిని వదిలారు. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు క్రమంగా పెరుగుతున్న వరద ప్రవాహం పెరుగుతోంది. సిద్దిపేట జిల్లాలో ఉదృతంగా ప్రవహిస్తున్న కూడవెల్లి, మోహితుమ్మెద, చిట్యాల వాగులతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూరు, మంజీరా, నల్లవాగు, నారింజ ప్రాజెక్టులకు పోటెత్తుతున్న వరదనీరు స్థానికంగా ఉన్న దిగువ ప్రాంత గ్రామాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.గత మూడు రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో అన్ని ప్రాజెక్టుల వద్ద జలకళ కనిపిస్తోంది. కాళేశ్వరం సమీపంలో గోదావరి, ప్రాణహిత నదులు ప్రవహిస్తున్నాయి. ఈ రెండు నదులు పుష్కరఘాట్ వద్ద 9.770 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్నాయి. రాష్ట్రంతోపాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద పోటెత్తింది. ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా భద్రాచలం వద్దకు గోదావరి నుంచి 12 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. వర్షానికి తోడు గోదావరి వరద ఎగపోటు కారణంగా వెంకటాపురం మండలంలోని బల్లకట్టు, కంకలవాగు, జిన్నెలవాగు, పూసువాగు, పెంకవాగులు ప్రమాదకరంగా మారాయి. పలు గ్రామాలకు ప్రవాహాలు అడ్డుగా ఉన్నాయి.

**ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో రాకపోకలు బంద్**

ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో వరద నీటిలో రాకపోకలు బంద్ అయ్యాయి. గోదావరి వరదపోటుతో రహదారులపై వరదనీరు చేరింది. పేరూరు-చంద్రుపట్ల గ్రామాల మధ్యనున్న రహదారిని మరిమాగువాగు ముంచెత్తింది. వంతెనపై వరదనీరు చేరడంతో టేకులగూడెం, పెదగంగారం, చంద్రుపట్ల, కృష్ణాపురం గ్రామాలకు పేరూరుతో సంబంధాలు తెగిపోయాయి. ఏడ్జర్లపల్లి-బొమ్మనపల్లి గ్రామాల మధ్య ఒర్రెలో వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**నిలిచిపోయిన ప్రజారవాణా వ్యవస్థ**

భూపాలపల్లి, మలహర్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. కాటారం నుంచి మేడారంకు వెళ్లే రహదారి మధ్యలో కేశవాపూర్- పెగడపల్లి గ్రామాల మధ్య పెద్దవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మహాముత్తారం - యమన్‌పల్లి మధ్య గల రోడ్డు తెగిపోయే అవకాశం ఉంది. దొబ్బలపాడు, యామన్ పల్లి, దౌత్పల్లి, నిమ్మగూడెం, కేశవపూర్, యత్నారం గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

**అటవీ గ్రామాలను చుట్టుముట్టిన వాగులు**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అటవీ గ్రామాలను వాగులు చుట్టుముట్టాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు చత్తీస్‌గఢ్‌లో పడుతున్న వానలతో మారుమూలగా ఉన్న కొండ వాగులు విరుచుకుపడుతున్నాయి. కలిపాక వాగు, పెదవాగు, పూస వాగు, పెంక వాగుల ప్రవాహంతో మండలంలోని భోదాపురం పంచాయతీ పరిధికి చెందిన సీతారాంపురం, ముత్తారం, తిప్పాపురం పంచాయతీకి చెందిన కొత్త గుంపు, తిప్పాపురం, కలిపాక, పెంక వాగు, గిరిజన గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరమయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ కుండపోతగా వర్షం కురుస్తుంది.

**సింగరేణికి భారీ నష్టం**

వరుణ ప్రతాపానికి జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జనజీవనం ఇళ్ళకే పరిమితమయ్యారు. ఏకధాటిగా కురిసిన వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. ధరూర్ క్యాంపులోని పోలీస్ డాగ్‌స్కాడ్ ఆఫీస్ వద్ద భారీ వృక్షం నేల కూలింది. సమయానికి అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సింగరేణి ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. వరద నీరు గనుల్లోకి చేరడంతో బొగ్గు వెలికి తీసే యంత్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

# వెళ్ళిపోండి..

(మొదటి పేజీ తరువాయి)

అయితే రోగులను , బాలింతలను తరలించేందుకు అధికారులు వహానాలు ఏర్పాటు చేయకపోవడం పై రోగుల బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై పై మండిపడ్డారు. ఇదీ లా ఉండగా మాత శిశు ఆసుపత్రి లో ఉన్న రోగులను డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ , స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి స్వచ్ఛందంగా మంచిర్యాల జిల్లా ఆసుపత్రికి వారిని తరలించడం చర్చనీయాంశం అయ్యింది. ప్రతి సంవత్సరం ఈ ఆసుపత్రి కి వరద ముంపు ఉందని తెలిసినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు మాత శిశు ఆసుపత్రిని వేరే చోటుకి తరలించే ప్రత్యామ్నాయ చేయక పోయారని ప్రతిపక్ష నాయకులు, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**వరదలు వస్తే ఖాళీ చేయాల్సిందే..**

ఎగువన ఎల్లంపల్లి, దిగిన సుందిళ్ల బ్యారేజీ ఈ రెండింటి మధ్యన ఉన్న గోదావరి నది నిండుకుండలా తలపిస్తుంది. ఏమాత్రం వర్షం కురిసినా జిల్లాలోని మాతా శిశు ఆసుపత్రికి వరద ముంపు పొంచి ఉంటుంది. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆసుపత్రి పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. దీంతో ఆస్పత్రిలోని కోట్ల రూపాయల విలువైన యంత్ర పరికరాలు, మందులు, ఇతర సామాన్లు బురద నీటిలో మునిగి పనికి రాకుండా పోయాయి. ఆసుపత్రి చుట్టూ లోపల బురదమయమయ్యింది. ఆస్పత్రిలో ప్రతి గదిలో పాములు, తేళ్లు స్వేచ్ఛ విహారం చేశాయి. సునీత అనే మహిళ (పారిశుద్ధ్య కార్మికు రాలు) గదులు శుభ్రం చేస్తుండగా బురదలో ఉన్న విషసర్పం కాటు వేసింది. ఆస్పత్రిని శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావడానికి నానా తండాలు పడాల్సి వచ్చింది. మళ్లీ అదే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉండటంతో మాతా శిశు ఆసుపత్రి నిర్మాణాం పై రాజకీయ దుమారం చెలరేగింది.

## వర్షానికి కూలిన ఇల్లు, ప్రభుత్వం ఆదుకోవాలని ఎదురు చూపులు





చేవెళ్ల జులై 21' (ప్రజా పాలన ):గత నాలుగు రోజులుగా ఎడతెరిపిగా కురిసిన వర్షాలకు చేవెళ్ల మండలం కందవాడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన నారాయణదాసు గూడలో రేకుల ఇల్లు కూలిపోయింది. నారాయణ దాసు కూడా చెందిన మాల అనసూయ భర్త బాలకృష్ణయ్య, తలదాచుకుంటున్న ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. ఎడతెరిపిగా కూర్చున్న వానలకు ఇల్లు వెనకవైపు కూడా పైకప్పు రేకులు పూర్తిగా కూలిపోవడంతో కుటుంబంలోని వారంతా భయభ్రాంతులకు గురవగా, అయితే వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇల్లు కూలిపోవడంతో ప్రస్తుతం కుటుంబం తలదాచుకోవడానికి నీడ లేక నిరశ్రాయమైంది. ప్రభుత్వం తమను ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని వారి కుటుంబం వేడుకుంటుంది..

నీట మునిగిన టమాట పంట

చేవెళ్ల మండలం బసేపూర్ గ్రామానికి చెందిన రైతు పండించిన టమాటా పంట చేను పూర్తిగా నీట మునిగింది.బస్టేపూర్ గ్రామానికి చెందిన ఎన్ శ్రీకాంత్ అనే రైతు ఒక ఎకరంలో టమాట పంట వేయగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట నీట మునిగిపోయిందని దాదాపుగా 3 లక్షల రూపాయలు వరకు నష్టం జరిగిందని రైతు తమ గోడును వెళ్లబోశాడు. ప్రభుత్వం అందించి తమను ఆదుకోవాలని రైతుల కోరారు..

## బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన కిషన్ రెడ్డి..

(మొదటి పేజీ తరువాయి)

గతంలో పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన బండి సంజయ్ నుంచి రాష్ట్ర పార్టీ పగ్గాలను తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కిషన్ రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జ్ ప్రకాశ్ జవదేకర్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ చుగ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణ, మాజీ సీఎంలు కిరణ్ కుమార్ రెడ్డి, నాదేండ్ల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ కార్యాలయం బయట ఏర్పాటు చేసిన సభ హాట్ హాట్ గా సాగింది. తన మీద సొంత పార్టీలోనే కొందరు హైకమాండ్‌కు ఫిర్యాదులు చేశారని బండి చెప్పుకొచ్చారు. కొత్తగా అధ్యక్ష పదవి చేపట్టిన కిషన్ రెడ్డిని అయినా ప్రశాంతంగా పని చేసుకోనివ్వాలిని చురకలు అంటించారు. కొందరు ఢిల్లీకి తప్పుడు ఫిర్యాదులు చేసి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఇదే సభలో మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కామెంట్స్ కూడా చర్చనీయాంశం అవుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపి రెండు ఒక్కటి కాదని చెప్పేందుకు.. కేంద్ర దర్యాప్తు సంస్థలపై రాజగోపాల్ తీవ్ర వాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను తప్పించేందుకు.. సీఎం కేసీఆర్ ఈడీని మేనేజ్ చేశారని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఈ సభలో మధ్యలో నుంచే వెళ్లిపోయారు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి. తెలంగాణ వ్యతిరేకులతో పాటు వేదికపై కార్యక్రమం ముగిసే వరకు కూర్చోలేకపోయానంటూ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని ఉద్దేశించి విజయశాంతి ట్విట్ చేయడం కలకలం రేపింది.

# అప్రమత్తంగా ఉండాలి

**కడెం ప్రాజెక్టు ను సందర్శించి డ్యామ్ గేట్ల వద్ద నీటి సామార్థ్యన్ని పరిశీలించిన కలెక్టర్.**



మంచిర్యాల బ్యూరో, ( కడెం ప్రాజెక్టు) జూలై 21, ప్రజాపాలన:కడెం ప్రాజెక్టు అధికారులు , ఆయకట్టు కింద ప్రాంతంలో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలో ని కడెం ప్రాజెక్టు కు భారీగా వరద నీర రావడంతో 14గేట్లు ఎత్తివేశారు. దీంతో శుక్రవారంఖానాపూర్ శాసన సభ్యురాలు రేఖా శ్యామ్ నాయక్ తో కలిసి కడెం ప్రాజెక్టు ను సందర్శించి డ్యామ్ గేట్ల వద్ద నీటి సామార్థ్యన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :గత ఐదు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కడం ప్రాజెక్టు ఎగువన కురుస్తున్న వర్షానికి భారీగా వరద నీరు పొంగి పొర్లుతుందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్తాయి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 696.200 అడుగులు ఉందని ,ఇన్ ఫ్లో 159230క్యూసెక్కులునీరు ప్రాజెక్ట్ లోకి చేరుతోందని తెలిపారు. గత సంవత్సరంలో డేంజర్ జోన్ లో నుండి బయటపడిన కడెం ప్రాజెక్టు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రజలు భయపడనవసరం లేదని అన్నారు.గురువారం రాత్రి నుండి కడెం ప్రాజెక్టు ఎగువ భాగంలో కురిసిన వర్షాలకు సుమారు లక్ష అరవై వేల క్యూసెక్కులు ఇన్ఫ్లోగా ప్రాజెక్టులోకి చేరుతుండడంతో ప్రాజెక్టు 18 గేట్లలో 14 గేట్లు పైకెత్తి 1,60,000 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారమని, మిగతా నాలుగు గేట్లు మోరాయించడంతో ముందు జాగ్రత్తగ చర్యగా పూర్తిస్థాయి మట్టం కంటే సుమారు 5 నుండి 6 ఫీట్ల తక్కువగా మైంటైన్ చేస్తున్నామని, అధికారులు చర్యలు చేపట్టారాని తెలిపారుఅలాగే కడెం దిగువ ప్రాంత.ప్రజలు గోదారి పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని, అత్యవసరమైతే తప్ప బయటకీ వెళ్ళరాదని కోరారు. అంతకుముందు నర్సపూర్ జీ, గొల్లమాడ కల్వర్ట్ లను పరిశీలించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## కమిషనర్ శ్రీకాంత్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్స్



ఇబ్రహింపట్నం జూలై తేది 21 ప్రజాపాలన ప్రతినిధి: తుర్కయంజాల్ మున్సిపాలిటి కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిషనర్ శ్రీకాంత్ ని హృదయపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రొక్కం అనిత చంద్రశేఖర్ రెడ్డి,కో ఆప్షన్లు పోరెడ్డి నరసింహారెడ్డి,కాకుమాను మరియమ్మ చెన్నయ్య,కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి,బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి,కొండు మల్లేష్,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,నారని కవిత శేఖర్ గౌడ్,తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా,పుల్లగుర్రం కీర్తన విజయ్ ఆనంద్ రెడ్డి,గుండ్ల భాగ్యమ్మ ధనరాజ్,15%ష్ట% వార్డ్ కౌన్సిలర్ %డ% తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి.

## రోడ్డుపై వరి నాట్లు వేసిన బిజెపి నాయకులు



శంకరపట్నం జూలై 21 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామం నుండి చర్లపల్లికి వెళ్లే దారి అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 2019 ఎన్నికల హామీలలో చర్లపల్లికి రోడ్డు వేస్తానని ఇచ్చిన మాట నీళ్ల మూటలా మారిందని బిజెపి నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని చర్లపల్లి ప్రజలు, రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా నాయకులు అలివేలు సమ్మిరెడ్డి, మాడా వెంకటరెడ్డి, సాగర్, శివారెడ్డి, బిజిలి సారయ్య బొజ్జ సాయి, బొంగోని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 4 రైల్వే స్టేషన్లలో రైలు ప్రయాణీకులకు చవక ధరలో ఆహారం అందజేత



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 4 రైల్వే స్టేషన్లలో రైలు ప్రయాణీకులకు చవక ధరలో ఆహారం అందజేస్తున్నామని తెలిపారు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సి. హెచ్. రాకేష్.తొలుత ఈ సదుపాయం హైదరాబాద్, విజయవాడ గుంతకల్లు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో ఈ భోజనాన్నిఅందిస్తున్నామన్నారు. ఇది ముఖ్యంగా జనరల్ కోచ్ లలో ప్రయాణించే రైలు ప్రయాణీకులకు సరసమైన, నాణ్యమైన మరియుపరిశుభ్రమైన ఆహారం అందజేయబడుతుందని,రైలు ప్రయాణీకులకు నాణ్యమైన, సరసమైన మరియు పరిశుభ్రమైన భోజనాన్ని అందించే ఉద్దేశంతో "ఎకానమీ మీల్స్" ను భారతీయ రైల్వే ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా రైలు ప్రయాణీకులకు ముఖ్యంగా జనరల్ కోచ్ లలోప్రయాణించే వారికి సరసమైన ధరలో రెండు రకాల భోజనాన్ని అందజేస్తారని,మొదటి రకం ఎకానమీ భోజనం 20 రూపాయలకు, రెండవ రకం కాంబో భోజనం 50 రూపాయలకు లభిస్తుందన్నారు.ఈ ఎకానమీ మీల్ రైల్వే స్టేషన్లలో ఉన్న ఐ.ఆర్.సి.టి.సీ (ఇండియన్ రైల్వే టూరిజం మరియు క్యాటరింగ్సర్వీస్) రిఫ్రెష్మెంట్ రూమ్ యొక్క కిచెన్ యూనిట్లు, జన్ ఆహార్ సర్వీస్ కౌంటర్ల ద్వారాఅందించబడుతున్నాయని తెలిపారు. జనరల్ కోచ్ ల సమీపం లో ప్లాట్ఫారమ్ ఈ సర్వీస్ కౌంటర్లు ఉంటాయని, తద్వారా అధికసంఖ్యలో ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు.అధీకృత విక్రేతలు సర్వీస్ కౌంటర్ల ద్వారా ప్రయాణీకులకుఎకానమీ భోజనం విక్రయిస్తారని,మొదటగా దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకులకు ఈ భోజనాన్ని అందించడానికి నాలుగు స్టేషన్లుగుర్తించబడగా,వీటిలో హైదరాబాద్, విజయవాడ, రేణిగుంట, గుంతకల్ రైల్వే స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఇప్పటికేజోన్లోని మొత్తం 4 స్టేషన్లలో అమ్మకాలను ప్రారంభించిందని,రైల్వే మంత్రిత్వ శాఖ జనరల్ కోచ్ లలో ప్రయాణించే రైలుప్రయాణికులకు సరసమైన, నాణ్యమైన భోజనాన్ని అందించడానికి చొరవను చేపట్టింది. మెనూలో సౌత్ఇండియన్ ఆహార పదార్థాలు కూడా ఉన్నాయన్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఎకానమీ భోజన సదుపాయం సాధారణ ప్రయాణీకులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం:జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 21, ప్రజాపాలన : జిల్లాలో గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులు, వాగులలో వరదనీరు చేరుతుందని, వరద పరిస్థితులలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి, తహశీల్దార్ విన్న రాజేశ్వర్తో కలిసి మంచిర్యాల వట్టణంలోని గోదావరి నది తీరం, ఎన్.టి.ఆర్. నగర్, రామ్నగర్, రాళ్ళవాగు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం. 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో గల మాతా శిశు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, ఆర్.ఎం.ఓ. భీష్మతో కలిసి సందర్శించి ఆసుపత్రిలోని పలు వార్డులు, ల్యాబ్ను పరిశీలించారు. మహిళలకు, గర్భిణులకు మాతా శిశు కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే తమ వివరాలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదు చేసుకోవాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవం ఆసుపత్రిలో చేసుకోవాలని తెలిపారు. న్యూట్రిషన్ కిట్, కె.సి.ఆర్. కిట్ అందించడం జరుగుతుందని తెలిపారు. నస్పూర్ మండలంలోని తోళ్ళవాగు ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 16వ రోజు వర్షంలో పంచాయతీ కార్మికుల నిరసన



అసిఫాబాద్ జిల్లా, జులై 21, ప్రజాపాలన : గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఎదుట ప్రారంభించిన సమ్మె శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది.3 రోజులుగా కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరసన తెలిపారు. కార్మికుల సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తూ ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరు లోకేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత,10 లక్షల ఇన్సూరెన్స్, కేటగిరి వైజ్ గా వేతనాలు, తదితర డిమాండ్లు పరిష్కరించాలని, సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. దళితులపై వివక్ష చూపుతున్న ప్రభుత్వం, కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కార్మికులు చిత్తుచిత్తుగా ఓడిస్తారని హెచ్చరించారు. 16వ రోజు సమ్మెలో మాట్ల రాజు, సమ్మయ్య, నాగేశ్వర్, తాహెర్, నవీన్, సునీత, సుగుణ,సుశీల, కార్మికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మెలో పాల్గొన్నారు.

# డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తాం



శంకరపట్నం జూలై 21 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలో 16రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెను ఉధృతం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాచర్ల మల్లేశం డిమాండ్ చేశారు.

## బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ రాజేశం కు, పద్మశాలీ కులస్తులు సన్మానం



ఆసిఫాబాద్ జూలై 21 (ప్రజాపాలన,ప్రతినిధి):జిల్లాలో పనిచేసిన కాలాన్ని మర్చిపోలేనని జాయింట్ కలెక్టర్ రాజేశం అన్నారు. శుక్రవారం తన చంబర్లో బదిలీ పై వెళ్తున్న అతనపు కలెక్టర్ ను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహించడం సంతోషంగా ఉందని ఇక్కడి ప్రజల ఆదరణ మర్చిపోలేనని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే బదిలీలు సహజమని ఎక్కడ విధులు నిర్వహించిన అక్కడి ప్రజల మన్ననలు పొందే విధంగా తమ విధి నిర్వహణ నిర్వహిస్తే ప్రజలు హక్కుల చేర్చుకుంటారని గుర్తు చేశారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సజీవన్,సంఘం నాయకులు ఇరుకుల్ల ఆంజనేయులు,గడదాసు మల్లన్న,కనకయ్య, గుండా శంకర్, సామల రాజయ్య, వెంకన్న, లింగయ్య ,శ్రీకాంత్, రాజలింగు, కేదారి,చందు, సంజీవ్, శైలేందర్, శ్రీనివాస్, అజయ్, ప్రకాష్ ,రమేష్, మధు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీఓ చాహాత్ బాజ్పాయ్ కి సన్మానం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి, జూలై 21) : ఆసిఫాబాద్ లో అదరపు కలెక్టర్ గా పనిచేసి,ఇటీవల ఉట్నూర్ ఐటిడిఏ ఈవో గా బదిలీపై వెళ్లి బాధ్యతలు స్వీకరించిన చాహత్ వాజ్పేయి, కి శుక్రవారం ఉట్నూర్ లోని తన చాంబర్ లో ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ చైర్మన్ ఎండి అహ్మద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మానంలో కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్, ఎండి ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 22, జులై 2023

# మౌలిక హక్కుల కోసమే ఉమ్మడి పౌరస్మృతి

ఉమ్మడి పౌరస్మృతి మతాచారాలను హరించి వేస్తుంది అన్నది అసత్యం. హిందూ, ముస్లింలకు సమానమైన హక్కులు లేకుండా, మతప్రాతిపదికన మహిళలను హీనంగా చూస్తూ, వారి మౌలిక హక్కులు కాలరాస్తున్న అమానుష చట్టాలను రద్దు చేసి అన్ని మతాలకు ఒకే చట్టాన్ని వర్తింపజేయాలన్నదే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం.సమాజంలో ప్రతి ఒక్కరికి నచ్చిన మతాన్ని స్వీకరించి, పాటించే హక్కును రాజ్యాంగం కల్పిస్తుంది. కానీ ఆ మతం పేరుతో ప్రత్యేక చట్టాన్ని ఆచరించాలన్న నిబంధన రాజ్యాంగంలో ఎక్కడా లేదు. ఇక్కడ మతాలకు, విశ్వాసాలకు, ఛాందసవాదానికి ఉన్న భేదాన్ని గుర్తించాలి. విశ్వాసం ఎవరికి ఏ మతంపైన అయినా ఉండవచ్చు, ఉండకపోవచ్చు, అది వ్యక్తిగతం. మతంపై విశ్వాసం ఉన్న అందరూ మతాచారాలను పాటించకపోవచ్చు. కానీ మత ఛాందసవాదం గుడ్డిగా పాటించి తీరాల్సిందే అంటుంది. ఈ ఛాందసవాదమే మతం పేరిట మౌలిక హక్కుల్ని హరిస్తుంది. ఇదే ఇప్పుడు ఉమ్మడి పౌరస్మృతికి అవరోధంగా మారింది. ఈ ఛాందసవాదం వల్లనే ముస్లిం మహిళలు వివాహం, విడాకులు, దత్తత, సమాన ఆస్తి హక్కు వంటి విషయాల్లో తీవ్రంగా నష్టపోతున్నారు. అందుకే వారు ట్రిపుల్ తలాక్ విషయంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి, తమలో ఉన్న సమాన హక్కుల వాంఛను వెలిబుచ్చారు. మత ప్రాతిపదికన సమాన హక్కులు హరించరాదన్న ప్రాథమిక సూత్రం ఉమ్మడి పౌరస్మృతిలో ఇమిడి ఉంది. కుల, మత, ప్రాంత, లింగ, వర్ణ, వర్గ బేధం లేకుండా అందరికీ ఒకే చట్టాన్ని అందించాలన్న మౌలిక ప్రాథమిక హక్కును ఇది అమలుపరుస్తుంది. ముస్లిం పర్సనల్ లా బోర్డు కూడా లా కమిషన్ ముందు తమ అభ్యంతరాలను, వాదనలను ప్రత్యక్షంగా కలిసి వినిపించే వెసులుబాటు కల్పించడాన్ని మనం స్వాగతించాలి. అనేక ముస్లిం సంస్థలు ఇప్పటికే మద్దతు పలికాయి. ప్రజల్లో కూడా ఎక్కడా ఈ చట్టానికి వ్యతిరేకత లేదు. కేవలం కొన్ని రాజకీయ పార్టీలే దీన్ని వ్యతిరేకిస్తుండటం గమనించాల్సిన విషయం. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న లెఫ్ట్ పార్టీలు కూడా 1986 షా బానో కేసు తర్వాత ఉమ్మడి పౌర స్మృతి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసిన విషయం మర్చిపోరాదు. సుప్రీంకోర్టు కూడా అనేక సందర్భాల్లో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేయడంపై కేంద్రాన్ని ప్రశ్నించింది.అనాదిగా భారతీయ సమాజంలో ఎన్నో దురాచారాలు వేళ్లూనుకుపోయాయి. ఈ ఛాందసవాదానికి ఏ మతమూ అతీతం కాదు. అన్ని మతాల్లోని ఛాందసవాదులు తమ సంస్కృతీ సంప్రదాయాలకు విరుద్ధమైన ఎలాంటి సంస్కరణలను ఆమోదించలేదు. సనాతన సంప్రదాయవాదులు వితంతు వివాహాలను, బాల్య వివాహాల రద్దును, నరబలుల నిర్మూలనను వ్యతిరేకించారు. చివరకు ఆంగ్ల విద్యను కూడా వ్యతిరేకించారు. వందల ఏళ్ల నుంచి ఎందరో సంఘసంస్కర్తలు ఎన్నో ఉద్యమాల ద్వారా ప్రజల్ని చైతన్యవంతులుగా చేసి వారిలో మార్పు తెచ్చారు. అలా హిందూ మతంలో సంస్కరణలు సాధ్యమయ్యాయి. మన దేశంలో షరియత్ లా అనాదిగా లేదు. అది మొఘలుల పరిపాలన కాలంలో దేశంలోకి ప్రవేశించింది. 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ పాలన నాటి కాలం చెల్లిన దాదాపు 1900 పైగా చట్టాలను రద్దు చేసింది. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు తగినట్టు ఈ చట్టాలను రద్దు చేసింది. ఆధునిక కాలంలో అంధకార యుగం నాటి శిక్షలు ఉన్న చట్టాలు ఇప్పుడు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. షరియత్ ప్రకారం దండనీతిలో ఉన్న కొన్ని కఠినమైన శిక్షలను ఇప్పుడు అమలు చేయటం ఆమోదయోగ్యం కానప్పుడు ఆధునిక చట్టాలు అందరికీ అమలు చేయడమే సమాన న్యాయం. షరియత్‌లో భాగమైన ఖిసాస్, దియాహ్, హద్ధ్, జినాహ్, ఖధ్ఫ్ లాంటి దండనీతిని మాత్రం అమలుపరచకుండా, ఆయా నేరాల్లో భారతీయ శిక్షాస్మృతిని అనుసరిస్తూ, వివాహం, విడాకులు, మహిళల హక్కులు, ఆస్తుల వారసత్వం విషయంలో మాత్రం షరియత్‌ను పాటించటం దేశాన్ని మత ప్రాతిపదికన విభజించటమే అవుతుంది. దేశంలోని ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు అనునిత్యం ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల అభివృద్ధితో మన దేశాన్ని పోల్చుతూ, నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఆర్థిక అభివృద్ధితో పాటు ఇతర అంశాల్లో భారత్ అట్టడుగున ఉందంటూ విమర్శిస్తుంటాయి. మరి అందరికీ సమాన హక్కులు కల్పించే ఉమ్మడి పౌరస్మృతిని మాత్రం ఎందుకు స్వాగతించడం లేదు? భారత రాజ్యాంగంలోని లౌకిక అనే పదానికి నిజమైన సార్థకత చేకూరాలంటే దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేసి తీరాలి. 1937లో బ్రిటిష్ కాలంలో ఆమోదం పొందిన ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్పట్లోనే క్రింది కోర్టులలో ఏకరూపత పొందలేదు. స్థానిక సంస్కృతులు భిన్నంగా ఉన్నందున అది సాధ్యం కాలేదు. అంతకు ముందు 1835లోనే బ్రిటిష్ ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ తెచ్చి సామాజిక, మతపరమైన ఏకీకృత చట్టం రూపొందించేందుకు విఫలయత్నం చేసింది. 1867 నుంచి గోవా రాష్ట్రంలో అప్పటి పోర్చుగీస్ పాలకులు గోవా సివిల్ కోడ్ పేరుతో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేశారు. అది నేటికీ కొనసాగుతుంది. భారత రాజ్యాంగంలోని నాలుగో భాగంలో ఆదేశిక సూత్రాలలో 44వ అధికరణం యూనిఫామ్ సివిల్ కోడ్ అమలుపరచాలని చెబుతుంది. దీన్ని అమలు పరిచేందుకు అధికరణ 25 ఎంతమాత్రం ఉల్లంఘన కాదు. అదేవిధంగా అధికరణ 29 ప్రకారం సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకునే హక్కుకు కూడా ఏ మాత్రం భంగం వాటిల్లదు. భారత రాజ్యాంగంలోని మౌలిక లక్షణాలకు ఏ విధమైన భంగం కలగని చట్టంగా ఉమ్మడి పౌరస్మృతి ఉంటుంది. ప్రాథమిక హక్కులకు భంగం కలగని విధంగా అమలుకు ఆస్కారం ఉన్న ఈ చట్టం ఇప్పుడు తక్షణ అవసరం. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, రెండవ అతిపెద్ద పట్టణీకరణ కలిగిన దేశంగా ఉన్న భారత్ మహిళలకు సమాన హక్కులు కల్పించడంలోను, మానవ హక్కుల సంరక్షణలో కూడా ముందు ఉండాలంటే, విశ్వ గురువుగా భవిష్యత్తులో వెలుగొందాలంటే కాలం చెల్లిన చట్టాలను, మత ఛాందసవాదానికి ఊతమిచ్చే చట్టాలను విడనాడాల్సిందే.

## ప్రతిపక్షాలు ప్రతిపాదించిన..

# ఇండియా సాధ్యపడేనా ?

## రెండు తెలుగు రాష్ట్రాల్లో చంద్ర గ్రహణం

బెంగళూరులో సమావేశమైన ప్రతిపక్ష పార్టీల కూటమిని ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా)గా పిలుస్తామని, ఎన్నికల ప్రచార నిర్వహణ కోసం ఢిల్లీలో సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీల తదుపరి సమావేశం ముంబైలో జరుగుతుందని ఖర్గే ధృవీకరించారు. కాంగ్రెస్ చీఫ్ పదకొండు మంది సభ్యుల సమన్వయ కమిటీ కూడా ప్రకటించారు సభ్యుల పేర్లు ముంబై సమావేశంలో చర్చించనున్నారు. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ ం యునైటెడ్ విపక్ష ఫ్రంట్‌గా పిలవబడుతుంది, బెంగళూరులో జరిగిన కీలక సమావేశంలో పాల్గొన్న 26 పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి, 2024 సాధారణ ఎన్నికల్లో "మోడీ వర్సెస్ ఇండియా" ఉంటుందని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ పేరు



దేశం పేరు వలెనే ఉన్నందున, చట్టపరమైన పరిశీలనను తట్టుకునే అవకాశాలు అన్వేషించాలి. ఇది ప్రజలను, ఓటర్లను తప్పుదోవ పట్టిస్తుందని ఎన్డీఏ పార్టీలు వాదిస్తున్నాయి. ఎలక్షన్ కమిషన్ కోర్టులో సవాలు చేసే అవకాశాలు ఉండవచ్చు. బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ)కి చెందిన 38 మంది సభ్యుల సమావేశం ఢిల్లీలో చాల పేలవంగా జరిగింది. సమావేశానికి హాజరైన పార్టీల్లో పదిహేను పార్టీలకు ఎక్కడ ప్రాతినిధ్యం లేని పార్టీలు ఉన్నాయి. ప్రజలలో ఏమాత్రం గుర్తింపు డిమాండ్ లేని పార్టీలను పిలిచి పెద్ద పీట వేశారు. చాలా పార్టీల పేర్లు కూడా ప్రజలు ఎప్పుడూ విని వుండరు. పదహారు పార్టీలు ఈశాన్య ప్రాంత పార్టీలు ఉన్నాయి భారతదేశంలో ఇన్ని పార్టీల గురించి ఎవరూ విని వుండరు. ఇంతకు ముందు వారు ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదు కానీ ఇప్పుడు ఒక్కొక్కరుగా (ఎన్డీయే పార్టీలతో) కలుస్తున్నారు ప్రధాని మోడీ ప్రతిపక్ష పార్టీలకు భయపడుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఎన్‌డీఏ ఐక్యంగా పోటీ చేస్తుందని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ విభాగాలు తీర్మానించాయి. ఈ సమావేశానికి తెలుగుదేశం బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి వాటిని అధికార ప్రతిపక్ష పార్టీలు పక్కన పెట్టాయి. కేసియార్, చంద్ర బాబులు ఎన్డీయే మీటింగుకు ఎందుకు వెళ్ళ లేదు అన్న చర్చ ఆసక్తికరంగా మారింది? బీజేపీ పెట్టిన అన్ని బిల్లులకు ఈ పార్టీలు మద్దతు తెలిపారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగిస్తే మాట్లాడరు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుంటే మాట్లాడరు. బిజేపీ కూటమిలోకి వెళ్ళితే ముస్లిం మైనార్టీ ఓట్లు పడవు అని భయం. ఇప్పుడే ఆ కూటమి లోకి వెళితే వామపక్షాలు వెంటనే యూ టర్న్ తీసుకోవచ్చు అని భయం.బీటీమ్ పాత్ర చాలా అవసరం అని తమ రిజర్వ్ ఫోర్స్ గా బీఆర్ఎస్ ఉండాలని బీజేపీ కోరిక. ఎన్నికల ముందు చేరాలా, ఎన్నికల తర్వాత చేరాలా, అసలు చేరకుండా బీజేపీబీటీమ్ గా వుండాలా, అనే విషయంలో తగినంత స్పష్టత చంద్రబాబు గారికి రాలేదు.అపర చాణిక్య మేధావి నారా చంద్రబాబు నాయుడుని పక్కన పెట్టినా మేము వచ్చే ఎన్నికల్లో జగన్ వ్యతిరేక ఓటు చీలనివ్వం మేము బీజేపీ తో అంటకాగి తిరుగుతామని తెలియజేస్తున్నాడు. 2019లో గెలిచిన దానికంటే 2024 లో పెద్ద ఆదేశాన్ని సాధించేందుకు మోడీ నాయకత్వంపై ఎన్డీయే కూటమి పార్టీలన్నీ పూర్తి విశ్వాసం ఉంచాయి. దేశమంతా అన్యాయం అక్రమం రాజ్యమేలుతుంది. ప్రజల అమాయకత్వం, నిర్లక్ష్యం ఫ్యూడల్ పాలనను నెత్తి మీదకు తెచ్చిపెట్టాయి. దేశానికి చీకటి రోజులు దాపురించాయి. దేశ పరిస్థితి చూస్తే భయమేస్తుంది అని నోబుల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ లాంటి వారు హెచ్చరించినా మతోన్మాదులు బరితెగించారు. దేశానికి ప్రశ్నించే గొంతులు అవసరమని తెలియజేస్తున్నారు. సుభిక్షమైన సంపన్న సమూహంగా కదులుతున్న భారతదేశాన్ని దుర్భరమైన స్థితిలో చూస్తున్నాము . ప్రజల అమాయకత్వం, మిడి మిడి జ్ఞానం, మూఢ నమ్మకాలు, దేశభక్తి , నిరక్షరాస్యత దానిని అంధభక్తిగా మార్చుకున్న మతరాజకీయ ఉద్దండులు మరియు హిందూ ధర్మ సంరక్షకులు దేశాన్ని రాతి యుగం లోకిమానవ విలువలు లోపించిన దుస్థితికి నెట్టివేశారు. ప్రతి ఎన్నికలకు ముందు సెన్సేషన్ సృష్టించడం, ప్రజల మధ్య ఉద్వేగాలు రెచ్చగొట్టేలా చేసి విజయాలు సాధించడంబీ అనే ప్రక్రియలో భాగంగా ఉమ్మడి పౌరస్మృతి దుమ్ము దులిపి తెరమీదకు సంఘ పరివార్ – బిజెపి పాలకులు తెచ్చారు. ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో తమ ఓటమిని జీర్ణించుకోలేక యుసిసి ద్వారా దానిని అధిగమించాలి ప్రయత్నిస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దీనిని ఆయుధంగా వాడుకోవాలని చూస్తున్నారు. అనేక మతాలు , కులాలు , జాతులు, తెగలు వున్న మన దేశంలో ఆయా సమూహాలకు ప్రత్యేక సంస్కృతి , సంప్రదాయాలు వున్న విషయం సంఘపరివార్– బిజెపి పాలకులకు తెలియదా. రాష్ట్ర పతులలో దళితుడయిన రామనాథ్ కోవింద్ పట్ల , ఆదివాసీ అయిన ద్రౌపది ముర్ము పట్ల దేవాలయాలలో వివక్షతను ఏమనాలి? సామాజిక జీవితంలో అనేక పద్ధతులలో జరుగుతున్న అస్పృశ్యత , ఇతర వివక్షతలను తొలగించే పనులు ఎందుకు చేయలేదు? శబరిమలలో మహిళల దేవాలయ ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ కుహనా ఆందోళనలు చేసిన సంఘపరివార్– బిజెపి పాలకులకు నిజంగా మహిళల సమానత్వం మీద ప్రేమ ఉన్నదా?హిందూ మతంలో కొన్ని రాష్ట్రాలలో మేనరికపు వివాహాలు ఆమోదం కాగా ,కొన్ని రాష్ట్రాలలో , కొన్ని ప్రాంతాలలో ఆమోదం లేదు. ఇతర మతాలలో అది నిషిద్దం. కొన్ని ప్రాంతాలలో పురుషుడు చనిపోతే ఆ మహిళను అన్న లేదా తమ్ముడు వివాహం చేసుకోవడానికి ఆమోదం వుంది. గిరిజనులలో బహుభార్యాత్వం ఆమోదం వుంది. ఈశాన్య రాష్ట్రాలలో ఇల్లరికం ఆమోదం వుంది. మోసగించబడి బిడ్డలతో ఒంటరిగా బతికే స్త్రీల హక్కుల రక్షణ సమస్యలు ఉన్నాయి. దేవదాసీ, వేశ్యలు వంటి విధి వంచితులను చట్టాలు చేసినా రక్షణ లేని వారి హక్కులు ఎలాగ ? ఎల్జీబీటీ తదితర సమూహాల హక్కులు ఎలాగ? కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులపై జరుగుతున్న హత్యాకాండలు ఖండించని వారు మానవ సమానత్వాన్ని , మహిళల సమానత్వాన్ని కోరుతారా! రాజ్యాంగంలో 25, 26 ఆర్టికల్స్ లో మత స్వేచ్ఛ ఇవ్వగా మత మార్పిడి నిరోధక చట్టాలు రాష్ట్రాలలో అమలు చేస్తున్న వారు. యుసిసి కోరడం కుటిలత్వం కాదా. ఒక పక్క మత స్వేచ్ఛ రాజ్యాంగం ఇవ్వగా బీ మత స్వేచ్ఛను హరించేలా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధం కాదా?. యుసిసి చేయడం ప్రధానంగా మహిళల కోసం అని చెబుతున్న పాలకులు మహిళల ప్రత్యేక హక్కుల రక్షణ కోసం ఈ తొమ్మిది సంవత్సరాలలో ఏ చట్టాలు చేయక పోగా ఉన్న హక్కులను కూడా హరించే ప్రయత్నాలు చేస్తున్నారు. మహిళల ఉద్యోగాల మీద వారి చదువు మీద ఆంక్షలు విధించే వారు యుసిసి కోరడంలో ఉద్దేశ్యం ఏమిటి? ప్రధానంగా %ఖజజ% పేరుతో మైనారిటీలు మహిళా వ్యతిరేకులు అని చెప్పి, ప్రజలలో విభజన సాధించి, దానిని ఎన్నికల విజయానికి వాడుకునే దురుద్దేశం కాదా. ఈ విషయంలో చిత్త శుద్ధి పాలకులకు వుంటే ఈ నాలుగు సంవత్సరాలలో ప్రజలలో చర్చలు ఎందుకు నిర్వహించ లేదు, అభిప్రాయ సేకరణ ఎందుకు చేయలేదు? అలాగే గో సంరక్షణ పేరుతో ప్రత్యేకించి మైనారిటీలను వేధించడం మనకు తెలిసిన విషయమే కదా. ఒకే దేశం, ఒకే భాష, ఒకే చట్టం అన్న వారు ఒకే మతం కోసం చేసే ప్రయత్నాలా. ముందుగా ఆయా సమూహాలలో, మతాలలో, కులాలలో , జాతులు , తెగలలో సంస్కరణలు అమలు చేయాలి. వాటి ద్వారా ఆయా సమూహాలలో సమానత్వాన్ని సాధించాలి. యుసిసి పేరుతో సంఘ పరివార్, బిజెపి పాలకులు చేస్తున్నది విద్వేష, విభజనవాద రాజకీయాలను మాత్రమే, విద్వేష , విభజన వాద రాజకీయాలను ఓడించాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు కృషి చేసే పార్టీలను గెలిపించాలి.

**డా. ముచ్చుకోట. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# రెండు సమావేశాలు

అధికార, ప్రతిపక్ష పార్టీలు మంగళవారం నాడు విడివిడిగా జరిపిన సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. బిజెపి దుష్ట పాలనను అంతమొందించాలన్న లక్ష్యంతో ప్రతిపక్ష పార్టీలు బెంగళూరులో సమావేశం కాగా, ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా తొమ్మిదేళ్లుగా మరచిపోయిన ఎన్‌డిఎ పార్టీలతో పాలక బిజెపి హడావిడిగా దేశ రాజధాని నగరం ఢిల్లీలో సమావేశం నిర్వహించింది. కేవలం ఎన్నికల దృష్టితోనే కాకుండా దేశ భవిష్యత్తుకు కూడా ఈ రెండు సమావేశాలు ఎంతో కీలకమైనవి! ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు దేశ ప్రజలకు కొత్తేమీకాదు. బెంగళూరు తరహా సమావేశం ఇంతకుముందు పాట్నాలో జరిగింది. దాని కొనసాగింపుగానే తాజా సమావేశం జరిగింది. రానున్న రోజుల్లోనూ మరికొన్ని సమావేశాలు ఉంటాయని, వాటిలోనే తమ కార్యాచరణను వెల్లడిస్తామని ప్రతిపక్ష నేతలు ప్రకటించారు. అయితే, గత బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలన్నింటిని కట్టగట్టి ఓడించడానికి తానొక్కడినే చాలంటూ ఛాతీ విరుచుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆకస్మికంగా ఎన్‌డిఎ పల్లవిని ఎత్తుకోవడమే అనూహ్యం! నిజానికి గుజరాత్‌లో మినహా గత మూడేళ్లలో వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మరీ ముఖ్యంగా హిమాచల్, కర్ణాటక ఫలితాలు బిజెపికి వణుకు పుటించాయి. ఆ తరువాత 26 ప్రతిపక్ష పార్టీలు ఏకం కావడం బిజెపి నేతలను బెంబేలెత్తిస్తున్నాయనడానికి ఈ హఠాత్తు సమావేశమే ఒక నిదర్శనం. హిందుత్వ నినాదంతో దేశ ప్రజలను చీల్చాలన్న ఎత్తుగడ ఎల్లకాలం సాగదని స్పష్టమౌతోంది. ప్రతిపక్షాల సమావేశానికి 26 పార్టీలు హాజరుకాగా, తాము నిర్వహించిన సమావేశానికి 38 పార్టీలు హాజరయ్యాయని బిజెపి గొప్పగా చెప్పుకుంటోంది. నిజానికి ఈ 38 పార్టీలలో రెండింటికి మాత్రమే పార్లమెంటులో చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రాతినిధ్యం ఉంది. 24 పార్టీలకు ప్రాతినిధ్యం లేదు. మిగిలిన వాటికి ఎన్నికల సంఘం గుర్తింపే లేదు. ఆ పార్టీల్లో కూడా చాలావరకు ఇడి, సిబిఐ, ఐటి, ఎన్‌ఐఎ దాడులకు భయపడి వచ్చి చేరినవే! ప్రతిపక్షాల సమావేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి వంటి అంశాలు చర్చకు వచ్చాయి. తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో ప్రజల హక్కులపైనా, జీవనోపాధిపైనా, స్వేచ్ఛపైనా, సౌభ్రాతృత్వంపైనా జరిగిన భయానక దాడిని విపక్ష నేతలు చర్చించారు. వీటిని పునరుద్ధరించడమే లక్ష్యంగా ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయెన్స్ (ఐఎన్‌డిఐఎ–ఇండియా)ను ప్రకటించారు. ఈ దిశలో మరింత విస్తృత కార్యాచరణను రూపొందించడమే లక్ష్యంగా త్వరలో మరోసారి సమావేశం కానున్నట్లు తెలిపారు. భేటీ అనంతరం నాయకులు చేసిన ప్రకటనలు కూడా ఈ స్ఫూర్తినే కనపరిచాయి. ప్రధాని పదవి పట్ల కాంగ్రెస్‌కు ఎటువంటి ఆసక్తి లేదని ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించడం, మిగిలిన పార్టీల నాయకులు కూడా ఇదే వైఖరి అవలంభించడం ఆహ్వానించదగిన పరిణామం. ప్రతిపక్షాల మధ్య వ్యక్తమైన ఇటువంటి ఐక్యతే గతంలో ఒకసారి బిజెపి ప్రభుత్వాన్ని అధికారం నుండి దించగలిగింది. ఎన్నికల సమరంలో రాష్ట్రాల పరిధిలో ఎక్కడికక్కడ సహకరించుకోవడం ద్వారా బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలన్న ఏకాభిప్రాయానికి విపక్ష పార్టీలు వచ్చాయి. బిజెపి నిర్వహించిన ఎన్‌డిఎ సమావేశం దీనికి భిన్నంగా నరేంద్రమోడీ చుట్టూ తిరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ఊసే ఈ సమావేశంలో కనిపించలేదు. మోడీ ఉపన్యాసం ప్రతిపక్షాలను ఆడిపోసుకోవడానికే పరిమితమైంది. తొమ్మిదేళ్ళ కాలంలో ఎన్‌డిఎ లోని వివిధ పార్టీలను నిట్టనిలువునా ఎందుకు చీల్చారో, ఇన్నేళ్ల పాటు ఒక్కసారి కూడా సమావేశం ఎందుకు నిర్వహించలేదో అన్న అంశాలపై కూడా ఆయన మిత్రపక్షాలకు వివరణ ఇవ్వలేదు. అయినా, ఆ సమావేశానికి చిన్నా చితక పార్టీలు హాజరయ్యాయంటే, ఒకటో, రెండో సీట్లు గెలవొచ్చనే ఆశ! రానున్న రోజుల్లో ఆ నమ్మకం కూడా పోదన్న గ్యారంటీ లేదు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ సమావేశానికి రాష్ట్రం నుండి జనసేన వెళ్లడం ఆ పార్టీతో పాటు, రాష్ట్రానికీ హాని కలిగించే చర్యే. ఈ పరిణామం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే రేవంత్ రెడ్డి విమర్శలు

**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు**



బోనకల్, జూలై 21 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు అన్నారు. పంటల సాగుకు 24 గంటల కరెంటు అవసరం లేదని రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బోనకల్లు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24 గంటలు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. పంటల సాగుకు ఉచిత విద్యుత్ వద్దనే వారికి, అన్నదాతలకు అన్యాయం చేసేవారికి రైతులే బుద్ధి చెబుతారన్నారు. ఇందుకోసం రైతులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్ కావాలో, కాంగ్రెస్ పార్టీ ఇస్తామంటున్న మూడు గంటల కరెంటు కావాలో అన్నదాతలే ఆలోచించాలని కోరారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని, రైతులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, బోనకల్ గ్రామ రైతు కన్వీనర్ మోర్ల నరసింహారావు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు చేరుతున్న వరదనీటిని పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో,జూలై 21, ప్రజాపాలన :గత 2 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని ప్రాజెక్టులు, బ్యారేజ్లకు చేరుకున్న వరదనీటి ఉధృతిని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు, మేడిగడ్డ, సరస్వతి, పార్వతి బ్యారేజ్ తో పాటు జిల్లాలోని వాగులలో చేరుతున్న వరదనీటి పరిస్థితులను పరిశీలించాలని, ఆయా ప్రాజెక్టులు, బ్యారేజ్ల నీటి నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా పై ప్రాంతాల నుండి చేరుతున్న వరదనీటి చేరికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వరద కారణంగా అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లయితే ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించిన టిడిపి



శంకరపట్నం జూలై 21 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో గత కొద్దిరోజులుగా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు శుక్రవారం టిడిపి మండల శాఖ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు సయ్యద్ ఆరిఫ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని త్వరితగతిన కార్మికులకు న్యాయం చేయాలని, కార్మికులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థ కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాబీర్, చందు, సమ్మయ్య, మండలం లోని వివిధ గ్రామాల కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇప్పుడే వద్దు ఎలక్షన్

## తాయిలంగా యిద్దాం: ఓట్లు గుంజుదాం



మధిర జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంలో సంవత్సర కాలం నుండి కొత్త పెన్షన్ లకోసం ఎదురుచూస్తున్న అన్నిఅర్హతలున్న లబ్దిదారులకు పెన్షన్ మంజూరుచేయకుండా కావాలని జాప్యంచేస్తున్న ప్రభుత్వ వైఖరిని, ఖమ్మం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు దుయ్యబట్టారు. మధిర మండల పరిధిలోని 22 గ్రామాల్లో సుమారు 275మంది వివిధ తరగతుల కింద పెన్షన్ కు అర్హులైనప్పటికీ, నిధులు మంజూరుచేయకుండా ప్రభుత్వం జాబితాను మూలనపడేసిందని ఆయన విమర్శించారు. మండలంలో పలువురు వృద్ధులు, వితంతువులు, శారీరిక వైకల్యం గలవారు, ఒంటరిగా వుంటున్న మహిళలు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేసుకొన్నారని, క్షేత్రస్థాయిలో అధికారులు విచారణచేసి 93-వృద్ధాప్య, 133 -వితంతు, 39- అంగవైకల్యం 10- ఇతర విభాగాల్లో పెన్షన్ మంజూరుకు అర్హులని తేల్చి నివేదిక సిద్ధంచేసారని, సంవత్సర కాలం గడుస్తున్నా అతీగతీ లేదన్నారు. ఏవిధమైన ఆసరాలేని, పరుల పంచన జీవనం సాగిస్తున్న కొందరు నిర్భాగ్యులు తమకు పెన్షన్ వస్తుందని, కష్టాలు తీరతాయని ఆశతో కాలంగడుపుతున్నారని, ఎవరికి మొరపెట్టుకోవాలో తెలియక దిక్కులేని స్థితిలో వున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు సంబంధిత అధికారులను సంప్రదించగా, ప్రభుత్వంనుండి ఆదేశాలు వచ్చాక మాత్రమే జాబితా కంప్యూటర్ లో అప్ లోడ్ చేస్తారని, తర్వాత డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆతర్వాత కలెక్టర్ అప్రూవల్ చేస్తేనే పెన్షన్లు మంజూరవుతాయని తెలిసిందని చెప్పారు. టిడిపి సీనియర్ నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ మండలాధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, టౌన్ పార్టీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పెన్షన్ మంజూరులో తాత్సారం చేస్తుందని, ఎలక్షన్ల ముందు నిధులు విడుదలచేసి ఎన్నికల తాయిలంగా ఎరవేసి లబ్దిపొందాలని చూస్తుందని, ఈ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుని ఇలా వ్యవహరిస్తుందని, బ్రతుకుదెరువు కు అండగావుండే పేదోడి సంక్షేమపథకాన్ని కూడా చౌకబారు రాజకీయాలకు వాడుకుంటుందని విమర్శించారు. ఇప్పటికైనా పెండింగులో వున్న అన్ని రకాల పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మల్లాది హనుమంతరావు హెచ్చరించారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులపై అధికారుల ప్రజా ప్రతినిధుల బెదిరింపులు ఆపాలి



ఇబ్రహింపట్నం జూలై తేది 21 ప్రజాపాలన ప్రతినిధి: గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మంచాల మండల కేంద్రంలో సమ్మె 16 వ రోజుకు చేరింది. కార్మికులు ఒంటికాలు పై నిలబడి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూగ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై శాంతియుతంగా సమ్మె మరింత ఉధృతం అవుతుందని ఆయన చెప్పారు. గ్రామాల్లో సమ్మె కారణంగా వాటర్ సప్లై పారిశుద్ధ్య పనులను చేయించడానికి ఒక్కొక్కరికి రోజుకు 600 రూపాయలు ఇచ్చి పనులు చేస్తున్నారని అన్నారు. రోజుకు ఒక్కొక్కరికి ఎన్ని వందలు ఇచ్చేయనా పనులు చేయించుకున్న మేము అడ్డు వచ్చేది లేదని కానీ కార్మికులను బెదిరించి పనుల్లోకి రమ్మని చెప్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు కార్మికులపై పలురకాలుగా బయభ్రాంతులకు గురి చేస్తు వారిని వేధిస్తున్నారని విమర్శించారు. 15 రోజులు విధుల్లోకి రాలేదు తొలగిస్తామని చెప్పి భయపెడుతున్నారనీ అన్నారు. 40,50 ఏళ్లుగా తక్కువ వేతనాలకు పని చేసిన కార్మికులను నేడు వారిని తీసివేసే హక్కు ఎవరికీ లేదని అధికారుల ప్రజాప్రతినిధుల హెచ్చరికలకు బయపడనవసరం లేదని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఎన్ని బెదిరింపులు చేసినా బెదరకుండా తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించి తీరుతామని చెప్పారు. ఎంత బెదిరింపులకు గురి చేసిన సమ్మెను తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఎవరు ఎన్ని రకాలుగా బెదిరించిన భయపడకుండా తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కాజా పాషా, భాస్కర్, నాయకులు రవి, జంగయ్య, నరసింహ, అర్జున్, సురేష్, వెంకటేష్, స్వరూప, రెడ్య , దర్శన్ ,నర్సమ్మ, జంగమ్మ, సాలమ్మ, కుమార్, కృష్ణ, రోశమ్మ, పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి.**



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: ఏడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి సూచించారు. నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసి పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముసురు వర్షాల కారణంగా పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. వర్షాలు విస్తృతంగా కురుస్తున్న సందర్భంగా ప్రజలు ప్రయాణాలు మానుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు. జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని, పెబ్బేరు, చిన్నంబావి, మదనాపుర్,అమారచింత, రేవల్లీ, కృష్ణానది తీరా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాలలో చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలన్నారు. ఆయా పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలన్నారు. సిద్దంగా వుండాలని గ్రామ పోలీసు అధికారులకు సూచించారు. విధ్యుత్ సరఫరాలో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. బారి వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్యలు వస్తే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్- 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6303923200 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## వర్షాల కారణంగా డివిజన్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి):గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి డివిజన్లోని పలు కాలనీలలో పర్యటించి లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా మద్ది యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా డివిజన్లోని పలుకాలనీలలో వరద నీరు ప్రవహిస్తుండడంతో వరద ప్రాంతాలను సందర్శించామని, పొంగుతున్న డ్రైనేజీలో వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశామని,ట్రాన్స్ఫార్మర్ల వద్ద ప్రజలు తిరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇంటింటికి తిరుగుతూ డివిజన్ ప్రజలను అప్రమత్తం చేస్తూ అత్యవసర పరిస్థితుల దుష్ట ప్రజలందరికీ తన నెంబర్ని ఇచ్చానని,24 గంటలు మున్సిపల్ సిబ్బంది, అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ముఖ్యంగా డివిజన్ ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలను కూడా అందిస్తానని మద్ది యుగంధర్ రెడ్డి అన్నారు. నిత్యం ప్రజల బాగోగులు చూస్తూ,వర్షంలో సైతం ప్రతి కాలనీ ప్రతి ఇంటికి తిరుగుతూ, ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నా కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డికి డివిజన్ ప్రజలు,కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, గుప్తా మోహన్ రెడ్డి, మహేష్, మల్లారెడ్డి, ఆదిత్య, మోహన్, నరసింహారెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గానికి అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గం అన్ని రంగాలలో ఆధిక్యతగా ఉన్నా కూడా ఏ రాజకీయ పార్టీ లు తమకు రాజకీయాలలో సముచిత న్యాయం చేయలేదన్నారు ఇండో గ్లోబల్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ పొట్లూరి శ్రీనివాస్ రావు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కమ్మ రాజకీయ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గం గత కొన్ని దశబ్దాలుగా రాజకీయాలలో అన్ని వర్గాల వారికి చేదోడు వాదోడు గా ఉంటున్నారన్నారు. తెలంగాణ లో విద్య లో, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో తాము ముందంజ లో ఉన్నామని, కమ్మ కులస్తులకు ఇకనైనా ప్రజలకు సేవ చేయడానికి అవకాశం కల్పించాలని అన్ని పార్టీ లకు విజ్ఞప్తి చేశారు. అతి బలియమైన శక్తిని అన్ని పార్టీ లు విస్మరించడం తగదన్నారు. తమకు సముచిత ప్రాధాన్యత ఇవ్వని పార్టీ లను తాము అలాగే చూస్తామన్నారు. అన్ని కులాలతో తమకు అవినాభావ సంబంధం ఉందన్నారు. రానున్న రోజుల్లో తమ భవిష్యత్ కార్యాచరణ ను ప్రకటిస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కమ్మ వారి పాత్ర చాలా ఉందన్నారు. తమకు కూడా కమ్మ కార్పొరేషన్ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తెలంగాణ కమ్మ సేవ సమితి జనరల్ సెక్రటరీ డాక్టర్ గోపాలం విద్యాసాగర్,కమ్మ మహాజన సంఘం ఖమ్మం ప్రెసిడెంట్ ఎర్నేని రామారావు,తెలంగాణ కమ్మ సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వేముల పృథ్వీ చౌదరి పాల్గొన్నారు.

## శంకరపట్నంలో 30 మిల్లి మీటర్ల వర్షపాతం



శంకరపట్నం జూలై 21 ప్రజాపాలన రిపోర్టర్:రాష్ట్రంలో ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం వరకు 42.6 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు. ఆదివారం నుండి వరుసగా ఆదివారం14.2, సోమవారం 0.00, మంగళవారం 44.2, బుధవారం 14.4, గురువారం23.2, శుక్రవారం42.6 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలియజేశారు. సగటున 30 మిల్లీమీటర్ల వర్షపాతం మండల కేంద్రంలో నమోదయినట్లు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



శంకరపట్నం జూలై 21 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కత్తెరమల్ల వెంకటి కుటుంబ సభ్యులను శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. కేశవపట్నం మొట్టమొదటి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీకి ఆయన చేసినా సేవలను ఎమ్మెల్యే గుర్తు చేస్తూ, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సాయం అందించి ఓదార్చారు. ఎమ్మెల్యే తో పాటూ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంటా మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై బంధం శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉంది

## మీది నిజమైన బీఆర్ఎస్ నా? లేక... చంద్రబాబు బీఆర్ఎస్ నా?: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ధ్వజం



బోనకల్ , జూలై 21 ప్రజా పాలన ప్రతినిధి: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చంద్రాబాబు ఏజెంట్ అంటూ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, గాలి దుర్గారావు మాట్లాడుతూ బంధం శ్రీనివాసరావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు ఏజెంట్ అంటూ శ్రీనివాసరావు మాట్లాడటం కంటే ముందు బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ గత చరిత్ర ఏంటో తెలుసుకొని మాట్లాడాలని ఇవాళ బీఆర్ఎస్ ప్రభుత్వంలో 88 మంది ఎమ్మెల్యేలు ఉంటే అందులో 44 మంది ఎమ్మెల్యేలు కూడా టీడీపి నుంచీ వచ్చిన వారేనని అంతేకాక ప్రస్తుత మంత్రిపదవుల్లో కొనసాగుతున్న కేసిఆర్ తో సహా మొత్తం 18 మంది ఉంటే అందులో 11 మంది మంత్రులు టీడీపి నుంచీ వచ్చిన వారేనని,బీఆర్ఎస్ పార్టీయే టీడీపి బి పార్టీ గా మారిందంటు ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలను నుంచి పెరుగుతున్న జనాదరణ చూసి ఓర్వలేక రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలకు తెరలేపిందని అన్నారు. నిజంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించి ఉంటే టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన సవాలు ఏదైతే ఉందో ఏసబ్ స్టేషన్ పరిధిలో అయినా బీఆర్ఎస్ పార్టీ 24 గంటలు ఉచిత విద్యుత్ అందించినట్లు నిరూపిస్తే ఆ సబ్ స్టేషన్ పరిధిలో తాము ఓట్లు అడగబోమని నిరూపించలేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆ సబ్ స్టేషన్ పరిధిలో అడుగు పెట్టకూడదని సవాలను ఇంతవరకు స్వీకరించలేదని మండల పరిధిలో మీరు ఏ సబ్ స్టేషన్ లో నైనా ఉచిత కరెంట్ ఇచ్చినట్లు నిరూపిస్తామంటే తాము సిద్ధంగా ఉన్నామంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణమాఫీ నేటి వరకు కూడా నెరవేర్చలేదని,బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు వేలకు వేలు వడ్డీలు చెల్లించి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటివరకు రుణమాఫీపై ప్రకటన చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. రైతులను నిలువునా మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని దుయ్యబట్టారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. రైతును రాజు చేసిన ప్రభుత్వం కూడా కాంగ్రెస్సేనని కీర్తించారు. సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బోనకల్ మండల కేంద్రంలో పంట నష్టపరిహారం పరిశీలించేందుకు వచ్చి ప్రతి ఎకరాకు పది వేలు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించి వెళ్లారని,ఇప్పటివరకు మండలంలో ఎన్ని ఎకరాలకు పంట నష్ట పరిహారం క్రిందా పదివేల రూపాయలు చెల్లించారో చెప్పాలని బంధం శ్రీనివాసరావును మీడియా ముఖంగా ప్రశ్నించారు. టీడీపి లేకపోతే బీఆర్ఎస్ పార్టీకీ నామరూపాలే లేవన్నారు. అలాంటి బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మీరు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ ను పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ, చొప్పకట్లపాలెం, చిరునోముల సర్పంచులు ఎర్రంశెట్టి సుబ్బారావు, ములకారపు రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రు నాయక్, వంగాల రామారావు, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మహిళలపై అఘాయిత్యాలు- దోషులను కఠినంగా శిక్షించాలి: నీలం పద్మ ఆలేరు



హైదరాబాద్ 21 జులై ప్రజాపాలన: మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించడమే కాకుండా పశువుల్లా పంట పొలాల్లో గ్యాంగ్ రేప్ చేసిన దుర్ఘటన పై దేశవ్యాప్తంగా విమర్శల వర్షం కురుస్తుంది. ఈ అంశంపై తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు ఆదేశాల మేరకు శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ... ఈ దుర్ఘటన అందరినీ చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసిన సంఘటనపై దేశవ్యాప్తంగా విమర్శలు కురిపిస్తున్నారు. అన్ని దళిత మరియు మహిళా సంఘాలు ఈ సంఘటనపై ఉవ్వెత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అందరూ చూస్తుండగానే మహిళను నగ్నంగా చేసి ఊరేగించడం చుట్టుపక్కల వారు చూస్తూ వినోదించడం మానవ జాతికి సిగ్గుచేటన్నారు. ఇంతటి ఘోరమైన సంఘటన జరిగితే ఏ ఒక్కరు కూడా ముందుకు రాకుండా ఆపాలని అన్యాయం అమానుషం అని అనకుండా ఉత్సవ విగ్రహాలుగా చూస్తూ పైశాచిక ఆనందం వ్యక్తం చేయడం చాలా బాధాకరం అని అన్నారు. ఈ ఘటన మన సమాజానికి మానవ జాతికి మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ దేశంలో మహిళలకు రక్షణ భద్రత ఎక్కడుందని ప్రశ్నించారు. రెండు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్న సంఘటనకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పార్లమెంటు దద్దరిల్లేల విపక్షాలు గొంతు చించుకుని మణిపూర్ సంఘటన అక్కడ జరుగుతున్న ధారుణ మారణ కాండలపై జరుగుతున్న పరిణామాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయడం మనందరికీ తెలిసిందే. ఈ సంఘటన జరిగి 79 రోజులు అయినా ప్రధానమంత్రి కి చీమ కూడా కుట్టినట్టుగా లేదని ఎద్దేవా చేశారు. మణిపూర్ లో మహిళలపై జరిగిన దారుణమైన సంఘటనకు సిగ్గుతో అవమానంతో తీవ్ర నిరాశ నిశృసలతో మనందరం తలదించుకోవాల్సిన పరిస్థితి అని అన్నారు. మణిపూర్ లో ఆదివాసి మహిళలకు వెంటనే తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆ పోకిరి లకు కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పించడం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. అధికార దాహంతో ఇలా వ్యవహరించడం క్షమించరాని నేరమన్నారు. ఈ సంఘటనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్య తీసుకోవాలని నీలం పద్మ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మానవ జాతి తలదించుకునేలా జరిగిన ఇలాంటి భయంకరమైన సంఘటన పట్ల మహిళలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పాలని అన్నారు. మణిపూర్ గిరిజనులపై ముఖ్యంగా మహిళలపై ఇటువంటి అనాగరిక హేయమైన చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మహిళా కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నారు. ఈ సంఘటనను ప్రేరేపించిన మరియు దానికి కారణమైన క్రూర మృగాలను కఠినంగా శిక్షించాలన్నారు. భారత న్యాయవ్యవస్థ ఇలాంటి దోషులను కఠినంగా శిక్షించాలని మనవి చేశారు. వీరికి అత్యంత కఠిన శిక్షలను వేయాలని మహిళా కాంగ్రెస్ తరపున సాటి మహిళలుగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల మరియు పట్టణ ప్రెసిడెంట్ లు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయింది అనుకున్న తల్లి తిరిగి ప్రత్యక్షం

మధిర జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో చనిపోయింది అనుకున్నా తల్లి తిరిగి ప్రత్యక్షంసినిమాలో మాదిరి జరిగిన యదార్థ సంఘటనకర్మకాండలు కూడా పూర్తి చేసిన కుటుంబ సభ్యులుయూట్యూబ్ ఛానల్ లో సదరు మహిళను గుర్తుపట్టిన కుటుంబ సభ్యులు లిరెండు సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యుల చెంతకు చేరిన మతిస్థిమితం లేని మహిళఆర్కే ఫౌండేషన్ ఆశ్రమ నిర్వాహకులకు కుటుంబ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా పుల్లూరు మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ అనే మహిళ ఆమె భర్త తిరుపతయ్య వారిద్దరి కుమారులతో కలిసి జీవనం సాగిస్తున్నారు. నాగేంద్రమ్మకు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో రెండు సంవత్సరాల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా సమాచారం దొరకకపోవడంతో డబ్బులు ఖర్చు పెట్టి మరి వార్తాపత్రికల్లో టీవీలోనూ ఆమె ఆచూకీ కోసం వెతక సాగారు. ఆమె వివరాల కోసం వెతికే సమయంలో సమీప ప్రాంతంలో కొండమీద ఒక మహిళను అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి హత్య చేసిన సంఘటన జరిగింది. హత్యగావించబడ్డ మహిళ ఆధారాలు లభించకపోవడంతో మతిస్థిమితం లేక తప్పిపోయిన నాగేంద్రమనే ఆ మహిళగా భావించి సదరు కుటుంబ సభ్యులు విచారం వ్యక్తం చేసి గత్యంతరం లేని పరిస్థితిలో కర్మకాండలు కూడా పూర్తి చేశారుఅనంతరం తిరిగి రెండు సంవత్సరాల తర్వాత ఆమె కుమారుడు సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్ వీక్షిస్తుండగా విజయవాడ పట్టణానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు వెంకట్ తన యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం చేసిన వీడియో వారి కుటుంబ సభ్యులను ఆశ్చర్యానందోత్సవాలకు గురిచేసింది ఆ వీడియోలో తన కన్నతల్ని గుర్తించిన కుమారుడు కుటుంబ సభ్యులకు వీడియో వివరాలు తెలియజేసి వీడియోని మరల పరిశీలించారు. ఆ వీడియోలో మధిర ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమంలో వారు ప్రతినిత్యం చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి సమాచారం ఆ వీడియోలో పొందుపరిచారు. అనూహ్యంగా ఆ మహిళ ఆ వీడియోలో ప్రసారం కావడంతో కుటుంబ సభ్యులు గుర్తుపట్టారు వెంటనే విజయవాడ యూట్యూబ్ ఛానల్ ప్రసారం చేసిన వెంకట్ కు వివరాలు తెలియజేసి అతని వద్ద నుండి ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమం వారిని వివరాలు కోసం సంప్రదించగా తప్పిపోయిన నాగేంద్రమ్మనే ఆ మహిళగా గుర్తుపట్టారు. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన శుక్రవారం



ఉదయం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి చేరుకొని నాగేంద్రమ్మను కలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్ వారిని సంప్రదించి ఆమె తాలూకు ఆధారాలను చూపించి ఆమెను తమకు అప్పగించాలని వేడుకొన్నారు. సదరు మహిళ రెండు సంవత్సరాల క్రితం మధిర పట్టణంలోని బంజారా కాలనీ ప్రాంతంలో మతిస్థిమితం లేక సంచరిస్తూ అసలే కరోనా హడావిడితో ఆ రోజుల్లో జనం భయభ్రాంతులకు గురవుతున్న సమయంలో ఇండ్లలోకి జరబడి అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉండటంలో స్థానికులు పోలీస్ వారికి సమాచారం ఇచ్చారని వారి సమాచారంతో పోలీసులు ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమం బాధ్యులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతిని సంప్రదించగా ఆ మహిళను వారి అనాధ శరణాలయానికి తరలించడం జరిగిందని ఆరోజు జరిగిన సంఘటన వివరాలను తెలిపారు. ఆ సమయంలో సదరు మహిళ తన పేరు కూడా చెప్పలేకపోవటంతో ఆశ్రమ నిర్వాహకులు ఆమెకు స్వర్ణ అని పేరు పెట్టి నిత్యం ఆమె ఆలనా పాలన చూసుకుంటున్నారు. కుటుంబ సభ్యులు పోలీస్ వారి సహకారంతో ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ నేతృత్వంలో కేసు పూర్వపరాలు పరిశీలించి సదర మహిళను వారి బంధువుల సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పగించారు. మతిస్థిమితం లేక తచ్చాడుతున్న మహిళను చేరదీసి ఆమెకు నిత్యసపర్యాలు చేసి తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆర్కే ఫౌండేషన్ అనాథ శరణాలయ నిర్వాహకులకు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతంతో కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను కలసి శాలువా కప్పి సన్మానించిన కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్



ఇబ్రహింపట్నం జూలై తేది 21 ప్రజాపాలన ప్రతినిధి: ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి జన్మదినోత్సవం సందర్భంగా బెంగుళూర్ లోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి కార్యదర్శి,తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి: బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు



మధిర జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారత ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం మరియు వీ వీ ప్యాట్ సంచార ప్రదర్శనలో ఓటు హక్కు వినియోగించుకున్న భారతీయ జనతా పార్టీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావుఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం మరియు వీ వీ ప్యాట్ సంచార ప్రదర్శన పై సంతృప్తి వ్యక్తం చేస్తూ 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని రాబోవు ఎన్నికలు ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలిని సూచించారు

## పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు: రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి





చేవెళ్ల జులై 21, (ప్రజా పాలన): కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం,గుర్తింపు కచ్చితంగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గా జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం ఆశించే వారి కన్నా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్త నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని, పార్టీలో చిన్న పెద్ద తేడా లేదని కష్టపడి పనిచేసే వారినే పార్టీ గుర్తిస్తుందని రానున్న ఎలక్షన్ లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఇలాగే కష్టపడితే రానున్న రోజుల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి PACS చేర్మెన్లు దేవర వెంకటరెడ్డి గోనె ప్రతాప్ రెడ్డి నక్క బుచ్చిరెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శులు రెడ్డిషెట్టి మధుసూధన్ గుప్తా పెంటయ్య గౌడ్ %ూజజ% కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ప్రధానకార్యదర్శి గుండాల రాములు చేవెళ్ళ ఉపసర్పంచ్ గంగి యాదయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ కాంగ్రెస్ చేవెళ్ళ పట్టణ అధ్యక్షుడు బండారి వెంకటరెడ్డి పార్టీ నాయకులు పాటి దామోదర్ రెడ్డి మల్గారి మల్లారెడ్డి యాలాలా మహేశ్వేర్ రెడ్డి పైండ్ల మధుసూధన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ పాండు యాదవ్ వినోద్ గౌడ్ పాల్గొన్నారు..

## నూతన కమిషనర్ ను సన్మానించిన చేన మోని రాఘవేందర్



ఇబ్రహింపట్నం జూలై తేది 21 ప్రజాపాలన ప్రతి నిధి: ఇబ్రహీం పట్నం నూతన మున్సిపల్ కమిషనర్ గా రవీందర్ సాగర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిలయ బిల్డింగ్ ప్లానర్ చెనమోని రాఘవేందర్ , టిపిఓ దీనిష్ , మున్సిపల్ సిబ్బంది కొంద్రు రాజ్ , కాపటి రాజ్ పాల్గొన్నారు.

# ప్రతికూల ప్రభావం నుండి ప్రత్తిని సురక్షితంగా రక్షించుకోవాలి

## బెల్లంపల్లి కె.వి.కి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వర్ నాయక్



మంచిర్యాల బ్యూరో, జూలై 21, ప్రజాపాలన: జిల్లాల్లో ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురిసే ఈ వర్షాల వల్ల ప్రత్తి పంటలో నష్టం వాటిల్లుతుందని, ప్రతికూల ప్రభావం నుండి ప్రత్తిని సురక్షితంగా ఉంచడానికి ప్రధాన శాస్త్రవేత్త , కార్యక్రమ సమన్వయకర్త, బెల్లంపల్లి బెల్లంపల్లి కె.వి.కి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వర్ నాయక్ రైతులకు పలు సూచనలు చేశారు. ఈమేరకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం గురించి రైతులు జాగ్రత్త వహించాలని , ప్రతికూల ప్రభావం నుండి ప్రత్తిని సురక్షితంగా ఉంచడానికి పంటల నిర్వహణలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రత్తి పంట 15 నుండి 30 రోజుల దశలో ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్తి పంటలో చేయవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో రైతులు పంటలో ఎరువులు వేయకూడదు అని, వర్షం తగ్గిన తరువాత నీటిని తీసివేసి పంట దశను దృష్టి లో పెట్టుకొని, తగిన సమయంలో, అవసరాన్ని బట్టి ఎరువులు వేయాలని సూచించారు. వర్షపు నీరు పేరుకుపోతే బయటకు వెళ్లేందుకు కాలువలు ఏర్పాట్లు చేయాలని,. 24 గంటలకు మించి వర్షపు నీరు పొలంలో నిల్వ ఉండకూడదన్నారు. చీడపీడల నుంచి పంటలను కాపాడేందుకు రైతులు పురుగుమందులు వాడవచ్చని, అయితే అది అనివార్యమైనప్పుడు మాత్రమేనని అన్నారు.నేలపై నీరు నిలవడమే కాకుండా మొక్కపై తేమ ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్తిలో వడలు తెగులు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది అలాగే ఈ మేఘావృతమైన వాతావరణం వల్ల ప్రత్తిలో ఆకుమచ్చ తెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి రైతులు కాపర్ ఆక్సిక్ క్లోరైడ్ 30 గ్రాములు, పది లీటర్ల నీటికి కలిపి స్ప్రేయర్ యొక్క నాజిల్ తీసేసి మొక్క చుట్టూ నేలను, తడిపినట్లయితే వడలు తెగులు నుండి ప్రత్తిని కాపాడుకోవచ్చు. ఆకుమచ్చ తెగులు నివారణకు ఒక గ్రాము కార్బన్డిజం 1 గ్రాము లీటర్ నీటికి లేదా కార్బన్డిజం మరియు మాంకోజిట్ మరియు 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. అదేవిధంగా ఈ వర్షాల వల్ల ప్రత్తి పంటలో పెరుగుదల తగ్గిపోతుంది అంటే ప్రతి మొక్కలు గిడసబారి పోతాయి ఎం కాబట్టి పంట పెరుగుదలకు మల్టీ-క 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసినట్లయితే పంట గిడసబారిపోకుండా కాపాడుకోవచ్చు. అదేవిధంగా వర్షాలు తగ్గిన తర్వాత ఒక ఎకరాకు 35 కిలోల యూరియా 10 కిలోల ఎం.ఓ.పి వేయాలి అని రైతులకు సూచించారు.

# రైతాంగానికి అధిక ప్రాధాన్యత

## విద్యుత్తు సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: స్వరాష్ట్రం ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలకంటే రైతాంగానికే అధిక ప్రాధాన్యత కల్పించిందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో 33/11కే వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి నాణ్యమైన 24గంటల విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి నాయమైన విద్యుత్తును అందించేందుకు గ్రామమాల్లో నూతన సబ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక సీఎం కేసీఆరని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# చల్లా నాగులును పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్..



తల్లాడ, జులై 21 (ప్రజాపాలన న్యూస్): లితల్లాడ ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, నాగులు దంపతులను కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల నాగులుకు అనారోగ్యం గురికావడంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ దయానంద్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు వడ్డే రామారావు, దుండేటి వీరారెడ్డి, వేమిషెట్టి నాగన్న, కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి),మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, సరికోండ అప్పల రాజు, మహిళలు పాల్గొన్నారు.లి

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

మధిర రూరల్ జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



మండలం మున్సిపాలిటీ పరిధిలో చెందిన వివిధ వార్డ్ లకు చెందిన వివిధ గ్రామాలలు చెందిన 6,73,0006లక్షల 73 వేల రిపాయల విలువ చేసే 22 సీఎం రిలీఫ్ ఫండ్ చేకులను నేరుగా లబ్ది దారులకు , మండల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రతినిధులతో కలిసి అందజేసారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ దేశంలోని తెలంగాణ రాష్ట్రం సంక్షేమ ఫలాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తూ అనేక వర్గాల ప్రజలకు మేలు చేసే ప్రభుత్వమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్ వెంకటేశ్వరరావు అరికి శ్రీనివాస్ వార్డు కౌన్సిలర్ వీరు అప్పారావు శిలం వెంకటరెడ్డి డిసిసి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు వీరారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ రెడ్డి చావా వేణు భాస్కర్ రెడ్డి జల్లేపల్లి బాబురావు వివిధ హోదాల్లో ఉన్న పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధి దారులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన డా.శరత్



హైదరాబాద్ 21 జులై ప్రజాపాలన: రాష్ట్రం మొత్తం లో గత కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తున్నాయి.చెరువులు కుంటలు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ లకు మంత్రులు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్.శరత్ అత్యవసర సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక, వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు వర్షాలకు తగు జాగ్రత్తల నిమిత్తం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన అడిషనల్ కలెక్టర్లు ఆర్.డి.మాధురి (రెవెన్యూ) చంద్రశేఖర్ బడుగు (స్థానిక సంస్థలు)వర్షాభావ పరిస్థితిని మరియు ఇతర శాఖల తనిఖీలు సమీక్షల బాధ్యతలను అప్పగించారు.ప్రస్తుత వర్షాభావ పరిస్థితిలో సాధారణ సెలవులు మంజూరు చేయడం కుదరదని జిల్లా అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు రోడ్డు మరియు కల్వర్టు లు తెగి పోయె ఆస్కారం ఉంటుంది కావున అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.రోజు వారీ గా క్షేత్ర స్థాయి అధికారులతో తనిఖీ చేయించాలని ఆదేశాలు జారీచేశారు. పాత భవనాలు ఇల్లు వర్షాలకు దెబ్బతినేలా ఉన్నాయి అలాంటి వాటిని గుర్తించి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట నష్టాలను రోజువారీ గా సమాచారం అందజేయాలి అని అన్నారు.అంటురోగాలు వ్యాపించ కుండా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో 24/7 ఎమర్జెన్సీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

# పార మెడికల్ ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం



మధిర రూరల్ జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ మండల పరిధిలో పారామెడికల్ ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య అదికారుల ఆదేశాలు మేరకు పి హెచ్ సీ దెందుకూరు వైద్యులు పృథ్వి ఆధ్వర్యంలో పారా మెడికల్ బృందం గ్రామాల్లో పట్టణాల్లో ఇంటింటికి తిరుగుతూ డ్రైడే ఫ్రైడే కార్యక్రమం ప్రజల ద్వారా చేపట్టినారు. మండల పి హెచ్ సీ పరిధిలో ఉన్న ఆరు సబ్ సెంటర్స్ దెందుకూరు ఖమ్మంపాడు, మహదేవపురం మడు పల్లి మండలం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రాంతంల్లో పరి సరాలలో పరిశుభ్రత దోమలు నివారణ వ్యక్తిగత పరిశుభ్రం గురించి సంపూర్ణముగా వివరించినారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య పరి వేక్ష కులు పబ్లిక్ హెల్త్ నర్సు పద్మావతి ఆరోగ్య విస్తీర్ణఅధికారి సనప గోవింద్ మలేరియా డెంగీ నోడల్ అధికారి ఆర్. వి సుబ్బలక్ష్మి టీబీ లెప్రసి నోడల్ అధికారి లంకా కొండయ్య సీనియర్ ఏ ఎన్ ఎమ్ లు జయమ్మ విజయకుమారి భారతి లక్ష్మి లీలా జూనియర్ ఏ ఎన్ ఎమ్ లు విజయ రాజేశ్వరి విజయలక్ష్మి సునీల అరుణ హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్ సరిమళ్ళ నాగేశ్వరావు మాత శిశువు సంరక్షణ నోడల్ అధికారి బి కౌ సల్య పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన చావా



ఎర్రుపాలెం జూలై 21 (ప్రజాపాలన ప్రతినిధి)స్థానిక బిఆర్ఎస్ కార్యాలయం నందు వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు లక్ష 91 వేల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ సిఫార్సులతో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు చొరవతో తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ కొండ బాల.కోటేశ్వరావు కృషితో మంజూరైన చెక్కులను ఏసియంమాజీ చైర్మన్ చవా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల అధ్యక్షులు పంబిసాంబశివరావు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. బడుగు బలహీన వర్గాలను ఆదుకునేది మన ముఖ్యమంత్రిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్ వల్లి, పెద్దగోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు,మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి, సర్పంచి ఎర్రమల భాస్కర్ రెడ్డి, రేమిడిచర్ల సర్పంచ్ చెన్నం రాజు పురుషోత్తమ రాజు, తెల్ల పాలెం సర్పంచ్ పెరుగు రామకృష్ణ ,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ పాలచెట్టి తిరుపతిరావు,మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి ,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరి.భాస్కరరావు,తోటపల్లి బాలరాజు, గొల్లపూడి యాకోబు,మహిళా మండల అధ్యక్షులు పులి శిరీష, పల్లె కంటి సుధీర్, డేవిడ్,పద్మ ,విగ్నేశ్వరి,రామిరెడ్డి నాగమణి, మారెళ్ళ వర్మ, అద్దంకి బాలరాజు, అనూష,ఈశ్వరమ్మ, నాయకులు పాల్గొన్నారు.

# ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం జూలై 21 (ప్రజా పాలన ప్రతినిధి): మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే 81వ జన్మదినం సందర్భంగా శుక్రవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు సీఎల్పీ నేత బట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం సిక్కు లను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు రూ: మొత్తం 1,18,500. రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాస రెడ్డి,పి ఎ సి ఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు,షేక్ జానీ భాషా నాయకులు,మల్లెల లక్ష్మణరావు,కంచర్ల వెంకట నరసయ్య,యన్నం పిచ్చిరెడ్డి,దేవరకొండ రాజీవ్ గాంధీ, శీలం వెంకటరామిరెడ్డి,శీలం ఉమా మహేశ్వరి,దేవరకొండ శ్రీను,దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, గుడేటి బాబు,బుర్ర వెంకట నారాయణ,నంద్రు జనార్దన్,రావూరి నాగబాబు,సామల నర్సిరెడ్డి,,దేవరకొండ అనీల్ కుమార్,ప్రత్తిపాటి ప్రఫుల్ కుమార్, షేక్ ఖాజా బాబు,గూడేటి సతీష్,నల్లమోతు ప్రభాకర్,వై శ్రీను,జి వెంకటేశ్వర్లు,యం జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టల్ టీ స్టాల్ ప్రారంభించిన రాష్ట్ర నాయకులు ప్రశాంత్ రెడ్డి (బంటి)



ఇబ్రహింపట్నం జూలై తేది 21 ప్రజాపాలన ప్రతినిధి.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఇంజాపూర్ లో ఏపీ ఆర్ క్రిస్టల్ ఎవెన్యూ వద్ద T-24 Hours టీ పాయింట్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) టీ స్టాల్ యజమాన్యం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో హరితహారంలో భాగంగా...మొక్కలను బుగ్గ తండ రోడ్ కు ఇరువైపులా నాటడం జరిగింది



ఇబ్రహింపట్నం జూలై తేది 21 ప్రజా పాలన ప్రతినిధి :ఈ కార్యక్రమంలోఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే విధంగా చూడాలని అదేవిధంగా మొక్కలు నాటడంలో మొక్కలు ఎంత విధంగా ఉపయోగపడతాయని కాలుష్యాన్ని స్వీకరించి మొక్కలు మంచి ఆక్సిజన్ అందిస్తాయని సర్పంచ్ అన్నారు. మంచాల మండల్ ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ గ్రామ సెక్రెటరీ వెంకటేశ్ వార్డ్ మెంబర్లు స్వప్న సురేష్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కావలి నరసింహ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితిని సమీక్షించిన ఆందోల్ డివిజన్ పంచాయతీ రాజ్ ఇఇ

హైదరాబాద్ 21 జులై ప్రజాపాలన: రాష్ట్రం మొత్తం లో గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ లు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కొన్ని రోడ్లను మరియు రోడ్డు డ్యాం లను ఆందోల్ డివిజన్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క తనిఖీ చేశారు. తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ ఇంజనీర్ లకు సూచించారు. పై అధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుత వర్షాభావ పరిస్థితిలో సాధారణ సెలవులు మంజూరు చేయడం కుదరదని చెప్పారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మరియు కల్వర్టు లు తెగి పోయె ఆస్కారం ఉంటుంది కావున అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీచేశారు. పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు డి.బాలలింగం, సిహెచ్.రాకేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద బీరవల్లి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

బోనకల్, జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామంలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు (కామన్ సర్వీస్ సెంటర్) హెల్త్ కేర్ వారి హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో లేబర్ గుర్తింపు కార్డు కలిగి ఉండి, 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల వారికి బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్ ,క్యాన్సర్ దాదాపు 50 రకముల రోగాలకి



సంబంధించిన రక్త పరీక్షలు రోగులకు నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని హెల్త్ క్యాంప్ సిసి జి. శ్రీనివాసరావు, డాక్టర్ సాయికుమార్ తెలియజేశారు. ఈ పరీక్షలు ప్రవేట్ ల్యాబ్ లో చేయాలంటే ఒక వ్యక్తికి దాదాపు పదివేల వరకు ఖర్చు అవుతుందని కావున ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ని వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపు ని సర్పంచ్ ఆళ్ళ పుల్లమ్మ, ఎంపీటీసీ కర్లకుంట దేవమణి, సిపిఎం శాఖ కార్యదర్శి పెద్దప్రోలు కోటేశ్వరావు, ప్రారంభించారు. ఈ క్యాంపులో ఆర్ఎంపి ఉసికెల సురేష్, రెడ్డి బోయిన ఉద్దండు, రోగులు క్యాంపు నిర్వహకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవ కేంద్రాన్నిప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా పెబ్బేర్ మున్సిపాలిటీ కేంద్రంలోని సరోజినీ హాస్పిటల్ లో శుక్రవారం మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోగ్య శ్రీ సేవలను ప్రారంభించారు. అంతకన్నా ముందు మున్సిపాలిటీ పట్టణం 12వ వార్డులోని పీర్ల చావిడిలో ఉన్న ఫిర్లను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఆరోగ్య శ్రీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, జడ్పిటీసీ పద్మ, ఎంపీపీ శైలజ, సింగిల్ విండో చైర్మన్లు రంగారెడ్డి, కోదండరాం రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, నాయకులు సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.



## కమల్ హాసన్ అంటే ఆ మాత్రం ఉంటది..

# బచ్చన్ సాబ్ ఫిదా

ప్రభాస్ చేస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం ప్రాజెక్ట్ కె. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. దాదాపు రూ. 500కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. వైజయంతి బ్యానర్ పై ఈ మూవీ తెరకెక్కిస్తున్నారు. ప్రాజెక్ట్ కె సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 'శాన్ డియాగో కామిక్ కాన్' ఈవెంట్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ సినిమాకి సినిమా కల్కి 2898 ఏడీ అనే నామకరణం చేశారు. ఈ ఈవెంట్ లో ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్, కమల్ హాసన్ వంటి వారు పాల్గొన్నారు. అయితే, ఈ ఈవెంట్ కి అమితాబ్ హాజరుకాలేదు. కానీ, ఆన్ లైన్ లో హాజరయ్యారు. ఈ సందర్భంగా అమితాబ్, కమల్ హాసన్ పై ప్రశంసల వర్షం కురిపించారు.



ముందుగా, కమల్ మాట్లాడుతూ, అమితాబచ్చన్ చాలా ఎనర్జీగా ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. దానికి వెంటనే అమితాబచ్చన్ స్పందించారు. కమల్ నువ్వు అంత చాలా సింపుల్ గా ఉండకు, నువ్వు అంతకంటే గొప్ప నటుడివి అంటూ ప్రశంసలు కురిపించారు. కమల్ ప్రతి సినిమా రియాల్టీగా ఉంటుందని, ప్రతి సినిమాకి చాలా ఎఫర్ట్ పెడతాడని ప్రశంసించారు. కమల్ పోషించిన పాత్రలు అద్భుతంగా ఉంటాయన్నారు. అతడు ఉన్న సినిమాలో నటించడం గౌరవంగా ఉందని బిగ్ బి పేర్కొన్నారు. తామిద్దరం గతంలో కూడా ఓ సినిమా చేశామని, కానీ ఇది చాలా స్పెషల్ అని పేర్కొన్నారు. అమితాబ్ ప్రశంసలకు కమల్ మనస్ఫూర్తిగా నవ్వుతూ స్పందించారు. షోలే సినిమాకు తాను అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేశాను అని చెప్పారు. ఆ సినిమా చూసిన తర్వాత తాను అసలు నిద్రపోలేదు అని చెప్పారు. ఓ గొప్ప ఫిల్మ్ మేకర్ తో కలిసి పని చేసే అవకాశం తనకు దక్కిందన్నారు. ఓ టెక్నీషియన్ గా ఆ రోజు రాత్రి తాను అసలు నిద్రపోలేదన్నారు. అమిత్ జీ అలాంటి ఎన్నో సినిమాలు చేశారని. తన సినిమాల గురించి ఆయన చెప్పడం తనకు చాలా గొప్పగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఈ మూవీ లో ప్రభాస్ ఫస్ట్ లుక్ ని విడుదల చేసినప్పుడు చాలా విమర్శలు వచ్చాయి. విపరీతంగా ట్రోల్ చేశారు. కానీ, ఒక్కసారి మూవీ గ్లింప్స్ చూసిన తర్వాత అందరూ నోరెళ్లపెట్టారు. సూపర్ అంటూ ప్రశంసిస్తున్నారు.

## ఫ్యాన్స్ కి ఓ రేంజ్ ట్రీట్ ఇస్తున్న ప్రభాస్ ఇంటెన్స్ లుక్స్..!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ చిత్రం "కల్కి 2898" ని అయితే మేకర్స్ హాలీవుడ్ ఈవెంట్ లో అయితే అనౌన్స్ చేసి ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ భారీ చిత్రం నుంచి అయితే మేకర్స్ ఓ రేంజ్ లో విజువల్స్ ని ప్రెజెంట్ చేయగా దర్శకుడు ప్రభాస్ ని ప్రెజెంట్ చేసిన విధానం కూడా అమితంగా ఇంప్రెసివ్ చేసేలా ఉందని చెప్పాలి. అయితే ఈ గ్లింప్స్ లో ఎక్స్ లెంట్ థీమ్ అండ్ డీటెయిల్స్ తో పాటుగా ప్రభాస్ ఇంటెన్స్ లుక్స్ కూడా ఫ్యాన్స్ కి మాత్రం ఓ రేంజ్ లో ట్రీట్ ని ఇస్తున్నాయి. మెయిన్ గా కొన్ని పర్టిక్యులర్ షాట్స్ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా కూడా మారాయి. ఆ లాంగ్ హెయిర్ సహా తన సూపర్ హీరో సూట్ లో కొన్ని విజువల్స్ లో ప్రభాస్ వింటేజ్ లుక్స్ లో కనిపిస్తున్నాడు. ఇక లాస్ట్ లో ఓ షాట్ అయితే బాహుబలి టైం లో చూసిన ప్రభాస్ కూడా గుర్తురాక మానదు. దీనితో అయితే ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ ఈ సినిమాతో దక్కేలా ఉన్నాయని చెప్పాలి.

## "ఓజి" కోసం పవన్ ఈ సాలిడ్ లుక్ రెడీ చేస్తాడా?




ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా పలు సాలిడ్ చిత్రాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాల్లో అయితే జెట్ స్పీడ్ లో షూటింగ్ కంప్లీట్ చేసుకుంటున్న సాలిడ్ యాక్షన్ డ్రామా "ఓజి" కూడా ఒకటి కాగా ఈ చిత్రాన్ని యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ లుక్స్ పై ఇది వరకే సాలిడ్ బజ్ అయితే వచ్చింది. పవన్ ఈ చిత్రంలో మొత్తం మూడు టైం లైన్స్ లో కనిపిస్తాడని టాక్ ఉంది. అయితే లేటెస్ట్ గా పవన్ ని ఫ్యాన్స్ ఎక్కువగా చూడాలి అనుకుంటున్నా ఫుల్ గడ్డం లుక్ లో కూడా ఓజి లో పవన్ కనిపించనున్నాడని తెలుస్తుంది. "వకీల్ సాబ్" చిత్రంలో కొంత నిడివి వరకు ఈ లుక్ లో కనిపించిన పవన్ ఫ్యాన్స్ కి ట్రీట్ ఇచ్చాడు. దీనితో పవన్ నుంచి మరో సినిమా ఈ సాలిడ్ లుక్ లో చూడాలి అని ఫ్యాన్స్ చాలా మంది అనుకున్నారు. అయితే ఇది ఇప్పుడు ఈ భారీ చిత్రంలో చూడొచ్చని తెలుస్తుంది. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## భగవంత్ కేసరి ఆ సినిమాను దించేస్తున్నారా..?



నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో అనీల్ రావిపుడి డైరెక్షన్ లో వస్తున్న సినిమా భగవంత్ కేసరి. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి హరీష్ పెద్ది ఈ సినిమా నిర్మిస్తున్నారు. సినిమాలో కాజల్ అగర్వాల్, శ్రీ లీల నటిస్తున్నారు. రీసెంట్ గా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలు పెంచగా సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని అర్థమవుతుంది. దసరా కానుకగా భగవంత్ కేసరి రిలీజ్ ఉంటుందని తెలుస్తుండగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ వైరల్ గా మారింది. భగవంత్ కేసరి సినిమా ఒక బాలీవుడ్ సినిమా స్పూర్తిగా తీస్తున్నారన్న టాక్ తెర మీదకు వచ్చింది. ? బాలీవుడ్ లో 1992 లో వచ్చిన ఖుదా గవా సినిమాకు భగవంత్ కేసరికి దగ్గర పోలికలు ఉన్నట్టుగా చెప్పుకుంటున్నారు. ప్రేయసికి ఇచ్చిన మాట కోసం శత్రువుని చంపుతాడు హీరో అమితాబ్ బచ్చన్. ఈ టైం లో స్నేహితుడి కోసం జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మరోపక్క ఇతనెవరో తెలియకుండా మరో చోట కూతురు పెరిగి పెద్దది అవుతుంది. సో ఈ కథకు బాలకృష్ణ భగవంత్ కేసరికి చాలా దగ్గరగా ఉంటుందని తెలుస్తుంది. ఖుదా గవా సినిమాలో నాగార్జున కూడా నటించారు. అందులో శ్రీదేవి ఫీమేల్ లీడ్ గా నటించింది. ఇక ఈ సినిమాలో కాజల్ హీరోయిన్ గా నటిస్తుండగా శ్రీ లీల బాలయ్య కూతురిగా నటిస్తుందని టాక్. మొత్తానికి బాలీవుడ్ సినిమాకు స్పూర్తిగా భగవంత్ కేసరి సినిమా వస్తుందని వస్తున్న ఈ వార్తలు నిజమా కాదా అన్నది సినిమా వస్తే తెలుస్తుంది. అఖండ, వీర సింహా రెడ్డి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్లు అందుకున్న బాలయ్య బాబు భగవంత్ కేసరితో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు. సంక్రాంతికి వీర సింహంగా హిట్ కొట్టిన బాలకృష్ణ దసరాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవాలని చూస్తున్నాడు. పటాస్ టు ఎఫ్3 వరుస సక్సెస్ లతో దూసుకెళ్తున్న డైరెక్టర్ అనీల్ రావిపుడి భగవంత్ కేసరితో మరో బ్లాక్ బస్టర్ టార్గెట్ పెట్టుకున్నాడు.

## నో అంటే నో.. విశ్వక్ కౌంటర్ బేబీ గురించేనా?




తాజాగా, మరోసారి అలాంటి ట్వీటే చేశాడు. అయితే, ఆ ట్వీట్ దేని గురించా అనే చర్చ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. టాలెంటెడ్ యంగ్ హీరోల్లో విశ్వక్ సేన్ కూడా ఒకరు. కేవలం హీరోగా నటించడమే కాదు, డైరెక్షన్ బాధ్యతలు కూడా పూర్తిగా నిర్వహించగల సత్తా ఉన్నోడు. తాను నటించిన రెండు సినిమాలకు ఆయనే స్వయంగా డైరెక్షన్ చేసి వ్వా అనిపించుకున్నాడు. ఆ రెండు సినిమాలు అనుకన్నంత హిట్ కాకపోయినా, ఆయనలోని డైరెక్టర్ మాత్రం అందరికీ నచ్చేశాడు. ఇటీవల దాస్ కా దమ్కీ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అందులో డ్యూయల్ రోల్ లో అదరగొట్టాడు. ముఖ్యంగా నెగిటివ్ రోల్ లో ఆయన పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం విశ్వక్ చేతిలో రెండు, మూడు సినిమాలు కూడా ఉన్నాయి. విశ్వక్ కేవలం సినిమాలతోనే కాదు, సోషల్ మీడియాలో ట్వీట్స్ చేస్తూ కూడా తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. తనకు నచ్చిన విషయాలు, నచ్చని విషయాలతో పాటు, తనను ఎవరైనా ఏదైనా అంటే వెంటనే ఫాట్ మని కొట్టినట్లుగా ట్వీట్స్ చేస్తూ ఉంటాడు. తాజాగా, మరోసారి అలాంటి ట్వీటే చేశాడు. అయితే, ఆ ట్వీట్ దేని గురించా అనే చర్చ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఆయన చేసిన ట్వీట్ ఏంటంటే, 'నో అంటే నో అనేది మగవాళ్లకు కూడా వర్తిస్తుంది. అందుకే ప్రశాంతంగా, కూల్ గా ఉండండి. ప్రశాంతతను పంచండి. రిలాక్స్ అవ్వండి' అంటూ ట్వీట్ చేశాడు. అసలు విశ్వక్ ఈ ట్వీట్ ఎందుకు చేశాడా అని ఫ్యాన్స్ నెట్టింట చర్చించడం మొదలుపెట్టారు. అసలు ఏదీ లేకుండా, ఆయన ఈ ట్వీట్ చేయడు కదా, ఏం జరిగి ఉంటుందా అని ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో ఓ వార్త వెలుగులోకి వచ్చింది. ఏంటంటే, ఇటీవల బేబీ సినిమా విడుదలై, సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఈ మూవీ సక్సెస్ మీట్ లో డైరెక్టర్ సాయి రాజేష్ ఓ మాట అన్నారు. తాను హృదయ కాలేయం సినిమా తీసిన డైరెక్టర్ ని అని, తనతో సినిమా చేయడానికి ఓ హీరో నిరాకరించాడు అంటూ కామెంట్ చేశాడు. కనీసం కథ కూడా వినలేదు అని ఆయన వాపోయారు. ఎవరబ్బా ఆ హీరో అనే చర్చ ఓ వైపు జరుగుతుండగా, అంతలో విశ్వక్ నుంచి ఓ ట్వీట్ వచ్చింది. ఇంకేముంది, ఆ మూవీని రిజెక్ట్ చేసింది విశ్వక్ సేన్ అని, డైరెక్టర్ అన్నది ఆయునేనని అందుకే, ఇప్పుడు విశ్వక్ ఇలాంటి ట్వీట్ చేశాడు అంటూ నెటిజన్లు ఓ కన్క్లూజన్ కి వస్తున్నారు. మరి అందులో నిజం ఎంతవరకు ఉన్నది అన్న విషయం మాత్రం తెలియాల్సి ఉంది. ఎవరో ఒకరు ఈ విషయం పై మాట్లాడి క్లారిటీ ఇస్తే గానీ ఈ చర్చకి ఫులిస్టాప్ పడదు.

## ఓటిటి డేట్ ఫిక్స్ చేసుకున్న "సామజవరగమన"




యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో శ్రీవిష్ణు హీరోగా రెబా మోనికా హీరోయిన్ గా దర్శకుడు రామ్ అబ్బరాజు తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ ఫ్యామిలీ కామెడీ ఎంటర్టైనర్ చిత్రం "సామజవరగమన". మరి శ్రీవిష్ణు కెరీర్ లోనే పెద్ద హిట్ గా నిలిచిన ఈ చిత్రం తెలుగు స్టేట్స్ సహా యూఎస్ లో కూడా సెన్సేషనల్ రన్ ని అయితే నమోదు చేసింది. ఇక థియేటర్స్ లో ఆల్ మోస్ట్ రన్ ని కంప్లీట్ చేసుకుంటున్న ఈ చిత్రం ఇప్పుడు ఓటిటి వీక్షకులని అలరించేందుకు సిద్ధం అయ్యింది. ఈ చిత్రం స్ట్రీమింగ్ హక్కులు "ఆహా" వారు సొంతం చేసుకోగా ఇప్పుడు ఆహా వారు అయితే ఈ చిత్రం స్ట్రీమింగ్ డేట్ ని లాక్ చేశారు. మరి ఈ చిత్రం ఈ జూలై 28 నుంచి స్ట్రీమింగ్ కి రాబోతున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ సినిమా ఓటిటి రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నవారికి ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి హాస్య మూవీస్ వారు నిర్మాణం వహించగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో అయితే సినిమా రిలీజ్ అయ్యింది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989